# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 11 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 69/ పేజీలు : 8 / వెల : రూ.5/-


# దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది

## పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైంది

- పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉంది
- దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవే..
- 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు
- యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్
- కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు
- దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు..యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం
- కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు
- నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఆయన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభించి మాట్లాడారు. పోలీసు శాఖపై తనకు స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. దేశంలో ఉన్న గొప్ప వర్సిటీలు నెహ్రూ స్థాపించినవేనని చెప్పారు. "16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



### పోలీసు వ్యవస్థకి వైఎస్ జగన్
## క్షమాపణ చెప్పాలి

: ఎంపీ పురందేశ్వరి

- పోలీసులపై వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదు
- వారు ఎన్నో కష్టతరమైన పరీక్షల్లో నెగ్గి పోలీస్ యూనిఫామ్ సంపాదించుకుంటారు
- పోలీసుల్లో మహిళలూ ఉన్నారన్న విషయం మర్చిపోయి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు

**శాంతిభ్రదతలను కాపాడటం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టే పోలీసులపై వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని భాజపా ఎంపీ పురందేశ్వరి మండిపడ్డారు.**

శాంతిభ్రదతలను కాపాడటం కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టే పోలీసులపై వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదని భాజపా ఎంపీ పురందేశ్వరి మండిపడ్డారు. వారు ఎన్నో కష్టతరమైన పరీక్షల్లో నెగ్గి పోలీస్ యూనిఫామ్ సంపాదించుకుంటారని తెలిపారు. పోలీసుల్లో మహిళలూ ఉన్నారన్న విషయం మర్చిపోయి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. పోలీసు వ్యవస్థకు ఆయన క్షమాపణలు చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు

### పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు..




# 2 నెలల్లో పూర్తి చేయండి..

## హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15,644 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం కోసం 2022 ఏప్రిల్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత ధర్మాసనం రాష్ట్ర హైకోర్టు తీర్పును సమర్థిస్తూ తీర్పులు వెలువరించింది. ఈ మేరకు బుధవారం విచారణ జరపగా జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పు ప్రకారం వివాదాస్పద ప్రశ్నలను నిపుణుల కమిటీకి ప్రతిపాదించి రెండు నెలల్లోపు మొత్తం నియామక ప్రక్రియను పూర్తిచేయాలని బోర్డును ఆదేశించింది. అలాగే ఇప్పటికే పూర్తయిన నియామకాలపై ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

**అసలేం జరిగిందంటే..?..** తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు మొత్తం 15,644 కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి సంబంధించి రెండేళ్ల క్రితం అంటే 2023 ఏప్రిల్ 30న రాత పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో 12 ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని పలువురు అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సంస్థ ప్రిలిమినరీ కీని నిపుణుల కమిటీకి ప్రతిపాదించి దాని సిఫార్సుల ఆధారంగా 2023 మే 30న తుది ఆన్సర్ కీ విడుదల చేసింది. అయితే కొందరు అభ్యర్థులు దాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ పిటిషన్లపై విచారించి నాలుగు ప్రశ్నలను తొలగించాలని ఆదేశించింది. దీంతో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. అది ఏకసభ్య ధర్మాసనం తీర్పును పక్కనపెట్టి.. మొత్తం 12 ప్రశ్నలను ఉస్మానియా యూనివర్సిటీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సంయుక్తంగా ఏర్పాటు చేసే స్వతంత్ర నిపుణుల కమిటీకి నివేదించాలని 2024 జనవరి 1న ఆదేశించింది. నాలుగు వారాల్లోపు కమిటీ పరిశీలించి రిక్రూట్‌మెంట్ బోర్డుకు సిఫార్సు చేయాలని, అలాగే నియామకాలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు 2024 జనవరి 24న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ నియామకాలు చేపడితే తుది తీర్పునకు లోబడి ఉంటాయని పేర్కొంటూ సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరి 2న మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. తాజాగా ఆ పిటిషన్‌పై విచారణ జరిగిన సుప్రీంకోర్టు ధర్మాసనం బోర్డు తీరును తప్పుబట్టింది. హైకోర్టు తీర్పు ప్రకారం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి రెండునెలల్లో మొత్తం నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే

..2వ పేజీలో



రెండుళ్లుగా కోర్టు కేసుల్లో నానుతున్న పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు మొండి వైఖరిని అత్యున్నత ధర్మాసనం తప్పుబట్టింది. అది దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది..

# పరారీలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి..

## లుకౌట్ నోటీసులు జారీ

### ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు

- అన్ని ఎయిర్‌పోర్టులు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు
- ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది
- పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు
- 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు
- వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి
- హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి

**నెల్లూరు:** వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. అన్ని ఎయిర్‌పోర్టులు, సీపోర్టులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. ఇప్పటికే కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. మరోవైపు పోలీసులు మూడు సార్లు నోటీసులు ఇచ్చినా ఆయన విచారణకు హాజరు కాలేదు. 12 రోజులుగా కాకాణి, మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వీరి ఆచూకీ కోసం ఎస్పీ కృష్ణకాంత్ నేతృత్వంలో 6 పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ముమ్మరంగా గాలిస్తున్నాయి. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఇప్పటికే క్వార్ట్జ్ అక్రమ తరలింపు, అట్రాసిటీ, పోలీసులను దూషించిన కేసులను నమోదు చేశారు. తన అనుచరులతో కలిసి విదేశాలకు కలిసి రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్ ఎగుమతి చేసినట్లు



ఆరోపణలున్నాయి. ఈక్రమంలో విదేశాల నుంచి పెద్దమొత్తాల్లో నగదు బదిలీపై పూర్తిస్థాయిలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పేలుడు పదార్థాలు సరఫరా చేసిన కంపెనీలు, కొన్న వ్యక్తులు, వినియోగంపైనా దర్యాప్తు చేస్తున్నారు.


### తిరుమలలో రెండు రోజుల పాటు
## 'తుంబురతీర్థ ముక్కోటి'..

తితిదే విస్తృత ఏర్పాట్లు

- తుంబురతీర్థ ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతి
- ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తాం
- భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం
- మార్గంలో ప్రైవేటు వాహనాలకు అనుమతి నిలిపివేశాం : తితిదే అధికారులు
- తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచన
- పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుంది

**కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో రెండు రోజుల పాటు 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది.**

**తిరుమల :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో ఏప్రిల్ 11, 12 తేదీల్లో (రెండు రోజుల పాటు) 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) విస్తృత ఏర్పాట్లు చేసింది. తుంబురతీర్థ ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో



వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం

..2వ పేజీలో

## తిరుమలలో రెండు రోజుల పాటు...

# 'తుంబురతీర్థ ముక్కోటి'..

**(మొదటిపేజి తరువాయి)** మార్గంలో ప్రైవేటు వాహనాలకు అనుమతి నిలిపివేశామని టిటిడే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పాపవినాశనం జలాశయం వద్ద భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ సరఫరా చేయనున్నట్లు చెప్పారు. తుంబురతీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉన్నందున వృద్ధులు, గుండె, శ్వాస సంబంధిత సమస్యలున్న వారికి అనుమతి లేదని టిటిడే స్పష్టం చేసింది. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తకోటి విశ్వాసం.

**తుంబురు తీర్థమంటే..** తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుంది



క్షేత్రం. ఒక ప్రళయకాలంలో తుంబురుడనే గంధర్వుడు ఈ తీర్థంలో మునగడంతో పునీతుడయ్యాడు. ప్రళయానికి గుర్తుగా ఇక్కడ కొండ చీలి ఉంటుంది. అక్కడే తుంబురతీర్థం ఉంటుంది.

**వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు...** తిరుమలలో శ్రీవారి వసంతోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వసంతోత్సవా ల్లో భాగంగా ఆలయం నుంచి ఉభయ దేవేరులతో మలయ ప్ప స్వామిని ఊరేగించారు. మాడవీధుల మీదుగా వసంత మండపానికి ఉత్సవర్లను తీసుకొచ్చారు. వసంత మండపం లో ఉత్సవర్లకు అర్చకులు అభిషేకాలు నిర్వహించారు.

## పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు

**(మొదటిపేజి తరువాయి)** ఇప్పటికే పూర్తైన 15,474 మంది అభ్యర్థుల నియామకాలను డిస్టర్బ్ చేయకుండా మిగిలిన 854 పోస్టుల నియామకాలు 2 నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ ఎస్ఎల్పీని రద్దు చేస్తున్నట్లు కోర్టు ప్రకటించింది.

### గుండెపోటు వచ్చే వారం రోజుల ముందు కనిపించే లక్షణాలు ఇవే..

## వెంటనే అప్రమత్తం అవ్వండి

**ఈ మధ్యకాలంలో గుండెపోటుతో మరణించారన్న వార్తలు తరచూ వింటున్నాం. కానీ గుండెపోటు అనేది అకస్మాత్తుగా రాదని, ముందస్తు హెచ్చరికలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటు వచ్చే వారం రోజుల ముందే ఈ లక్షణఆలు కనిపించడం మొదలవుతాయి. ఈ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. కొందరు నిపుణులు గుండెపోటు లక్షణాలు 1-2 నెలల ముందే కనిపిస్తాయని, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.**

**ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి:** ఛాతీ మధ్యలో ఒత్తిడి, బిగుతు లేదా నొప్పి ఉండవచ్చు,



ఇది కొన్ని నిమిషాలు లేదా ఎక్కువసేపు ఉండవచ్చు. సాధారణంగా ఎడమ చేతిలో నొప్పి మొదలై.. రెండు చేతులకూ పాకవచ్చు. ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి: ఛాతీ మధ్యలో ఒత్తిడి, బిగుతు లేదా నొప్పి ఉండవచ్చు, ఇది కొన్ని నిమిషాలు లేదా ఎక్కువసేపు ఉండవచ్చు. సాధారణంగా ఎడమ చేతిలో నొప్పి మొదలై.. రెండు చేతులకూ పాకవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: ఊపిరి తీసుకోవడంలో ఆటంకం కలగడం లేదా శ్వాస ఆడకపోవడం, అన్నటికంటే ముఖ్యంగా ఛాతీ నొప్పితో కలిసి వస్తే. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: ఊపిరి తీసుకోవడంలో ఆటంకం కలగడం లేదా శ్వాస ఆడకపోవడం, అన్నటికంటే ముఖ్యంగా ఛాతీ నొప్పితో కలిసి వస్తే. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. అలసట లేదా బలహీనత: అసాధారణమైన అలసట, శరీరం బలహీనంగా అనిపించడం, ముఖ్యంగా స్త్రీలలో ఈ లక్షణం స్పష్టంగా కనిపిస్తుంది. నేషనల్ హార్ట్, బ్లడ్ అండ్ లంగ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం పురుషుల కంటే మహిళల్లో ఈ లక్షణం ఎక్కువగా కనిపిస్తుంది. అలసట లేదా బలహీనత: అసాధారణమైన అలసట, శరీరం బలహీనంగా అనిపించడం, ముఖ్యంగా స్త్రీలలో ఈ లక్షణం స్పష్టంగా కనిపిస్తుంది. నేషనల్ హార్ట్, బ్లడ్ అండ్ లంగ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం పురుషుల కంటే మహిళల్లో ఈ లక్షణం ఎక్కువగా కనిపిస్తుంది. చేయి, భుజం లేదా దవడలో నొప్పి: ఛాతీ నుండి ఎడమ చేయి, భుజం లేదా దవడ వైపు వ్యాపించే నొప్పి లేదా అసౌకర్యం. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి. చేయి, భుజం లేదా దవడలో నొప్పి: ఛాతీ నుండి ఎడమ చేయి, భుజం లేదా దవడ వైపు వ్యాపించే నొప్పి లేదా అసౌకర్యం. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి. వికారం లేదా చెమటలు: కడుపులో అసౌకర్యం, వాంతులు వచ్చేలా ఉండటం లేదా చల్లని చెమటలు పట్టడం వంటివి కూడా గుండె పోటుకు సంకేతాలు అని చెప్పవచ్చు. వికారం లేదా చెమటలు: కడుపులో అసౌకర్యం, వాంతులు వచ్చేలా ఉండటం లేదా చల్లని చెమటలు పట్టడం వంటివి కూడా గుండె పోటుకు సంకేతాలు అని చెప్పవచ్చు. తల తిరగడం లేదా మూర్ఛ: రక్తప్రవాహం తగ్గడం వల్ల తల తిరగడం లేదా స్పృహ కోల్పోయే భావన కలగడం కూడా హార్ట్ అటాక్ కు సంకేతాలు. ఇలాంటి సమయం లో వెంటనే వైద్యుడిని కలవడం మంచిది. తల తిరగడం లేదా మూర్ఛ: రక్తప్రవాహం తగ్గడం వల్ల తల తిరగడం లేదా స్పృహ కోల్పోయే భావన కలగడం కూడా హార్ట్ అటాక్ కు సంకేతాలు. ఇలాంటి సమయం లో వెంటనే వైద్యుడిని కలవడం మంచిది.

## తెలంగాణ కోర్టు ఉద్యోగాల

# రాత పరీక్షల తేదీలు ఇవే..

### వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్

**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోర్టు ఉద్యోగాల రాత పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులు గురువారం విడుదలైనాయి. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ కింది డైరెక్ట్ లింక్ ద్వారా హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. రాత పరీక్షలు ఈ నెలలోనే ప్రారంభంకానున్నాయి..**




**హైదరాబాద్ :** తెలంగాణలో ఈ ఏడాది ప్రారంభంలో రాష్ట్ర హైకోర్టు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలు ఏప్రిల్ 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ప్రారంభంకానున్నాయి. తాజాగా ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను సైతం హైకోర్టు విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు నమోదు చేసి హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద సుమారు 1673 ఎగ్జామినర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, కాపీయిస్ట్, సబ్-ఆర్డినేట్ సర్వీస్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు రాత పరీక్షలు ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీ వరకు షిఫ్ట్‌ల వారీగా తెలంగాణ హైకోర్టు నిర్వహించనుంది.

**ఏ పరీక్ష ఎప్పుడంటే..**

ఎగ్జామినర్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 15, 2025.
జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 16, 2025.
ఫీల్డ్ అసిస్టెంట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 20, 2025.
రికార్డ్ అసిస్టెంట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 20, 2025.
కాపీయిస్ట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 15, 2025.
టైపిస్ట్ పరీక్ష తేదీ: ఏప్రిల్ 15, 2025.

తెలంగాణ యూవర్సిటీల్లో నియామకాలకు సన్నాహాలు ప్రారంభం

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 6 యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసేందుకు సర్కార్ కసరత్తులు ప్రారంభించింది. పోస్టులను భర్తీ చేసేందుకు న్యాయపరంగా, సాంకేతికంగా కార్యనిర్వాహక కమిటీలు (ఈసీ)లు తొలుత ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పూర్తిస్థాయి కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేయాలని ఉన్నత విద్యామండలి వీసీలను ఆదేశించింది. దీంతో యూనివర్సిటీల్లో పరిపాలనా విభాగంలో విధులు నిర్వహించిన ప్రొఫెసర్లు, విద్యానిపుణులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల పేర్లను అధికారులు పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా, సురవరం ప్రతాపరెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహిళా యూనివర్సిటీల వీసీలు, రిజిస్ట్రార్లు వేర్వేరుగా ఈసీలో సభ్యుల నియామకాలపై సీనియర్ ప్రొఫెసర్లతో తాజాగా చర్చించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కమిటీ సభ్యుల ఎంపికను వీలైనంత వేగంగా పూర్తిచేయాలని ఇందులో నిర్ణయించారు. కమిటీ సభ్యుల ఎంపిక పూర్తయ్యాక పూర్తి జాబితాను ఉన్నత విద్యామండలికి పంపి ఆమోదం పొందే అవకాశం ఉంది.

# మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు..

### ఆంజనేయ స్వామి దయతో కోలుకున్నాడు : చిరంజీవి

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. సింగపూర్ లోని ఓ స్కూల్ లో జరిగిన అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ చిక్కుకున్నాడు. ఈ ప్రమాదంలో చేతులు, కళ్ళకు స్వల్ప గాయాలు అయ్యాయి. పొగ ఊపిరితిత్తుల్లోకి వెళ్లడంతో కాస్త ఇబ్బందిపడ్డాడు. ఇక విషయం తెలుసుకున్న పవన్ విశాఖ నుంచి సింగపూర్ కు వెళ్లారు.**

పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఇటీవలే అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.. సింగపూర్ లో జరిగిన ఓ అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ చిక్కుకున్నాడు. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ కు చిన్న చిన్న గాయాలు అయ్యాయి. కాగా మార్క్ శంకర్ కు సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. విషయం తెలియగానే పవన్ కళ్యాణ్ విశాఖ నుంచి సింగపూర్ కు వెళ్లారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ కూడా సింగపూర్ వెళ్లారు. కాగా మార్క్ శంకర్ కు గాయాలయ్యాయి అని తెలిసి మెగా ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మార్క్ శంకర్ ఆరోగ్యం పై పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి అప్డేట్ అందించారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా మార్క్ శంకర్ ఆరోగ్యం గురించి సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ షేర్ చేశారు. "మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవమైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే



పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే వుంటాడు. రేపు హనుమత్ జయంతి, ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆయా ఊళ్ళల్లో, ఆయా ప్రాంతాల్లో మార్క్ శంకర్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ మా కుటుంబానికి అండగా నిలబడి ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారు, ఆశీస్సులు అందచేస్తున్నారు. నా తరపున, తమ్ముడు కళ్యాణ్ బాబు తరపున, మా కుటుంబం యావన్మంది తరపున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాం" అని మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. గతంలోనూ చిరంజీవి మార్క్ శంకర్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు చిరంజీవి. కాగా మార్క్ శంకర్‌కి సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. సింగపూర్ వెళ్ళిన పవన్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి శంకర్ ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు అయ్యాయని పొగ ఊపిరితిత్తుల్లోకి వెళ్లడంతో ఎమర్జెన్సీ వార్డులు చికిత్స అందించారన్నారు. మార్క్ కోలుకొంటున్నాడని, ప్రస్తుతం ఎమర్జెన్సీ వార్డు నుంచి మరో రూంకి షిఫ్ట్ చేశారన్నారు పవన్. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేసాడు. అయితే ఇంకా కోలుకోవాలి. మా కులదైవ మైన ఆంజనేయ స్వామి దయతో, కృపతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో, మళ్ళీ మామూలుగా ఎప్పటిలానే వుంటాడు.

# ఇదో వంద పడకల ఆస్పత్రి..!

### కానీ, లోపలికి వెళ్లి చూస్తే మాత్రం..!

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు నిర్మించిన ఆ ఆస్పత్రి అక్కరకు రాకుండా పోతోంది. కోట్ల రూపాయాల నిధులతో పూర్తి చేసి ఏడాదిన్నర గడుస్తున్నా నేటికి ఉపయోగంలోకి రాలేదు. రాజకీయ చిక్కుముడుల కారణంగా పేద ప్రజల పెద్దాసుపత్రి కల... కలగానే మిగిలిపోయింది. ఆపద సమయంలో పక్కరాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు అస్పత్రులపై ఆధారపడి.. ఓ వైపు ప్రాణాలు, మరో వైపు పైసలు పోగొట్టుకుంటున్నారు జనం.

విశాల భవనం.. ప్రాంగణంలో తుమ్మచెట్లు.. నిర్మానుష్యంగా కనిపిస్తున్న ఈ ప్రాంతం అలంపూర్ నియోజకవర్గ ప్రజల చిరకాలవాంఛ అయిన 100 పడకల ఆసుపత్రి. ఆపద



సమయంలో ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టే చోటు.. మరెంతో మంది చిన్నారులకు ఊపిరి పోసే ప్రాంతం. నిర్మాణం పూర్తి చేసుకొని.. ప్రారంభం సైతం చేశారు.. కానీ వైద్యం అందించేందుకు సిబ్బంది మాత్రం లేరు. దీంతో ఏడాదిన్నర కాలంగా కట్టిన బిల్డింగ్ కట్టినట్టే ఉంది.. తెచ్చిన వైద్య పరికరాలు వృథాగా ఉండిపోయాయి ఉన్నాయి. అలంపూర్ చౌరస్తాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.21 కోట్ల నిధులతో ఈ వంద పడకల ఆస్పత్రిని నిర్మించారు. కావాల్సిన వైద్య సదుపాయాలు, సామాగ్రితో 2023 అక్టోబర్ 5న లాంఛనంగా ప్రారంభించారు. ఏడాదిన్నర గడుస్తున్నా నేటికి వైద్యులు, సిబ్బంది కేటాయింపు జరగలేదు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలు పొందవచ్చునుకున్న అలంపూర్ నియోజకవర్గ ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. సిబ్బంది కేటాయింపులో జాప్యం కారణంగా అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు తయారైంది అలంపూర్ ప్రజల పరిస్థితి. ఇక ఉమ్మడి రాష్ట్రంలో అలంపూర్, చుట్టూ పరిసర గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా వైద్య సేవల కోసం ఏపీలోని కర్నూల్ నగరంపైనే ఆధారపడేవారు. అక్కడ ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు అస్పత్రుల్లో చికిత్స పొందేవారు. అయితే రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇక్కడి నుంచి వెళ్లిన రోగులకు ఆరోగ్య శ్రీ వంటి పథకాలు అమలు కావడం లేదు. దీంతో అక్కడి ప్రభుత్వ వైద్యులు తమను సరిగ్గా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు ఖర్చుపెట్టుకొని ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లాలి%ొ% లేదంటే 50కిలోమీటర్లు ప్రయాణించి గద్వాల్ ఆసుప్రతికి వెళ్లాలి. అయితే అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందించాల్సిన సమయంలో ఇబ్బందులు ఎదరవుతున్నాయి.

**వృథాగా పడి ఉన్న వైద్య పరికరాలు...** జాతీయ రహదారి - 44పై ఏ ప్రమాదం జరిగిన కర్నూల్ అస్పత్రిపైనే ప్రస్తుతం ఆధారపడాల్సి వస్తోంది. ఈ కారణంగా వైద్య సేవలు ఆలస్యంతో పలువురు క్షతగాత్రులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు సైతం ఉన్నాయి. ఈ ఆస్పత్రి ప్రారంభం అయ్యాక వైద్య సేవలకు అవసరమైన సామాగ్రి, సదుపాయాలు ఏర్పాటు చేశారు. 100 పడకల్లో సామాగ్రి, ఆక్సిజన్ పరికరాలు, సెలైన్ బాటిల్ స్టాండ్స్, వైద్య పరీక్షలు నిర్వహించే పరికరాలు అన్ని వచ్చేశాయి. ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, జనరల్, మెటర్నరీ వార్డులు సకల సదుపాయాలు కల్పించారు. నెలలు గడుస్తున్నా వైద్యులు, సిబ్బంది కేటాయింపులు లేక విలువైన వైద్య సామాగ్రి దుమ్ము పట్టిపోతున్నాయి. కొన్ని పరికరాలు, సామాగ్రి చోరికి గురైంది. మరికొన్ని రోజులు పరిస్థితి ఇలాగే కొనసాగితే భవనం బూతు బంగ్లాలా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**100 మందికి పైగా వైద్య సిబ్బంది అవసరం...** ఈ వందపడకల ఆస్పత్రి అందుబాటులోకి తేవాలంటే వీలైనంత త్వరగా వైద్యులు, నర్సులు, పారా మెడికల్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బందిని కేటాయించాల్సి ఉంది. సుమారు 100నుంచి 120మంది అన్ని రకాల సిబ్బంది అవసరమవుతారు. అయితే ఆస్పత్రికి వైద్యులు, సిబ్బంది కేటాయింపునకు ప్రతిపాదనలు పంపినా ఇప్పటివరకు వాటి ఊసే లేదు. ఏకంగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటించి అస్పత్రిని అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. వందపడకల ఆసుపత్రిలో వైద్యం అలంపూర్ ప్రజలకు కలగానే మిగిలిపోతోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం జరిగిన నేపథ్యంలో ఆ పార్టీకి మంచి పేరు వస్తుందని ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం సిబ్బందిని కేటాయిస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందే అవకాశముందని రాజకీయాలకు తావులేకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా వైద్య సేవలు ప్రారంభించాలని అలంపూర్ వాసులు కోరుతున్నారు.

### హనుమంతుడికి ఇష్టమైన ఈ నైవేద్యం పెడితే

## మీ కోరికలు నెరవేరుతాయి..!

**హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా చేసే నైవేద్య వంటకం.. వడలు. ఈ రోజు హనుమంతుడికి ఇష్టమైన వంటకాలలో ఇది ప్రధానమైనది. కొన్ని ప్రాంతాల్లో వడలతో హారాలను కూడా సమర్పించే ఆనవాయితీ ఉంది. మీరు కూడా భక్తిశ్రద్ధలతో స్వయంగా వడలు చేసి హనుమంతుడికి నైవేద్యంగా సమర్పించండి.**

జై శ్రీరాం ! మనందరి ఆరాధ్యుడు, భక్తహనుమంతుడు జన్మించిన పవిత్రమైన రోజైన హనుమాన్ జయంతి సందర్భంగా.. ఆయన్ని స్మరించుకుంటూ, ఆయనకు ఇష్టమైన నైవేద్యాన్ని సమర్పించడం ఆనవాయితీ. ఆయన్ని సంతృప్తిపర్చే భక్తితో వడలు తయారు చేసి సమర్పిద్దాం. ముందుగా హనుమాన్ జయంతి ప్రత్యేకత ఏంటో తెలుసుకుందాం. హనుమాన్ జయంతి అంటే హనుమంతుడు జన్మించిన పర్వదినంగా భావించబడుతుంది. ఈ రోజును చైత్ర పౌర్ణమి నాడు భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. శ్రీరామునికి విశ్వాస భక్తుడైన హనుమంతుడు ధైర్యం, శక్తి, భక్తి, వినయానికి ప్రతీకగా పరిగణించబడతాడు. ఆయన్ని కలియుగ దేవతగా భావిస్తూ భక్తులు ఈ రోజున ఉపవాసం ఉండి, విశేష పూజలు చేసి, హనుమాన్ చాలీసా పారాయణం చేయడం, భజనలు, ఆరాధనలు చేయడం ద్వారా ఆయన ఆశీస్సులు పొందాలని తపిస్తారు. ఈ రోజున హనుమంతుడికి నైవేద్యంగా వడలు సమర్పించడం విశేషం. వడలతో కూడిన హారాన్ని కూడా కొన్ని ప్రాంతాల్లో సమర్పించే సంప్రదాయం ఉంది. ఇప్పుడు మనం ఈ వడలను ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందాం.

**కావాల్సిన పదార్థాలు**

శనగపప్పు - 1 కప్పు మినపప్పు - 1 కప్పు జీలకర్ర - 1 టీస్పూన్ పచ్చిమిర్చి - రుచికి సరిపడా కొత్తిమీర - తగినంత అల్లం - 1 చిన్న ముక్క ఉప్పు - రుచికి సరిపడా చక్కెర - 1 టీస్పూన్ (ఆప్షనల్ మాత్రమే) ఇంగువ - టీస్పూన్ ఆయిల్ - ఫ్రై కి సరిపడా

**తయారీ విధానం...** ముందుగా శనగపప్పు, మినపప్పు ఒక్కొక్కటి వేరుగా రాత్రంతా నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఆ నీటిని పూర్తిగా వడగట్టి పప్పులను రెండు సార్లు శుభ్రంగా కడగాలి. తరువాత కొత్తిమీరను సన్నగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. అల్లం ముక్కను ఇంకా చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి లేదా మెత్తగా రుబ్బుకోవచ్చు. పచ్చిమిరపకాయలను మీకు కావాల్సిన స్టైల్ లో కట్ చేసుకోండి. ఇప్పుడు శనగపప్పు, మినపప్పు, కొత్తిమీర, అల్లం, పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు, చక్కెర, ఇంగువ వీటన్నింటినీ ఒక గ్రైండర్ జార్‌లో వేసి నీరు వేయకుండా చక్కగా మిక్సీలో రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని పూర్తిగా మెత్తగా కాకుండా మరి గట్టిగా కాకుండా మధ్య రకంలో రుబ్బుకోవాలి. ఇలా గ్రైండ్ చేసిన తర్వాత ఈ మిశ్రమంలో రెండు నుంచి మూడు స్పూన్ల వేడి నూనె వేసి బాగా కలపాలి. అప్పుడు చిన్న చిన్న ముద్దలు తీసుకుని చేతితో వడాలా తిప్పి మధ్యలో వేలితో చిన్న రంధ్రం చేయాలి.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా
# శాంతియుత ర్యాలీ

**కావలి ఏప్రిల్ 10 సూర్య న్యూస్** కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈనెల 14వ తేదీ సోమవారం నాడు నెల్లూరు లో తలపెట్టిన శాంతియుత ర్యాలీని



జయప్రదం చేయాలని ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ నూరుద్దీన్, కోరారు. ఈ సందర్భంగా నూరుద్దీన్ మాట్లాడుతూ శాంతియుత ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికలు,కరపత్రాలను జిల్లాలో ఉన్నటువంటి అన్ని మసీదులకు, మద్రాస, దర్గాలలో, అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15, 16 మరియు 24, 25ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆయా మత ప్రచారాలను, ఆస్తులను కాపాడుకునే బాధ్యత ఆయా మత సంస్థల పెద్దలకు ఉంటుంది. అన్యమతస్తులను ముస్లిం మత ఆచార వ్యవహారాలలో జోపించడం, ఆయా సంస్థల ఆస్తుల పరిరక్షణ బాధ్యత అన్యమతస్తులకు స్థానం కల్పించడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. హిందూ ధార్మిక వ్యవహారాలలో ముస్లింలకు స్థానం కల్పిస్తారా అని ప్రశ్నించారు?, వక్ఫ్ బోర్డ్ ట్రిబ్యునల్ను తొలగించడం, వంటి కుట్రపూరిత నల్ల చట్టాలను సెక్యులర్ వాదులు, సమైక్యవాదులు, రాజ్యాంగ పరిరక్షకులు, ప్రతి ఒక్కరూ దీనిని ఖండించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి రాజ్యాంగ పరిరక్షకులు, సమైక్యవాదులు, ముస్లిం సోదరులు అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు, మొహమ్మద్ జుబేర్, షేక్ ఖాసిం, షేక్ అహ్మద్ భాషా, షేక్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


## రీ సర్వే లో లోపాలు లేకుండా
# సమగ్రంగా నిర్వహించాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** పైలెట్ గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సర్వే, రెవెన్యూ




అధికారులను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన సి.బెలగల్ మండల కేంద్రంలోని సి.బెలగల్ గ్రామ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పని



తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేశారా? లేదా? అని కలెక్టర్ ఏడి, సర్వే ని అడిగి తెలుసుకున్నారు.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రోవర్ ద్వారా తీసుకున్న కో ఆర్డినేట్ పాయింట్స్ ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.అక్కడే ఉన్న పొలం రైతులు మల్లకొల్లు, లింగన్న ల తో కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా నోటీసులు ఇచ్చారా?? కొలతలు వేసే సమయంలో మీరు ఉన్నారా??? ఏమైనా ఇబ్బందులు కలిగాయా అని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు.పొలంలో పంట ఏం వేశారు ??? ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు?? ఎకరానికి ఎంత దిగుబడి వచ్చింది??? లాభం ఎంత వచ్చిందనే విషయాలను కలెక్టర్ రైతులను ఆరా తీశారు ?? ఉల్లి పంట వేయడం జరిగిందని ఈసారి ఉల్లి పంటకి ధర బాగున్నప్పటికీ, నీటి నాణ్యత సరిగా లేకపోవడంతో అనుకున్న స్థాయిలో చేతికి పంట రాలేదని కలెక్టర్ కి రైతులు వివరించారు. పంట దిగుబడి ఎందుకు తక్కువగా వస్తుంది, నీరు పొలాలకు ఎందుకు సరిగ్గా ఉపయోగకరంగా లేదు అనే విషయాలను తెలుసుకునేందుకు నీటిని, సాయిల్ ను చెక్ చేయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారుకార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి. బెలగల్ ఎంపిడిఓ రాణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# నిత్యవసర సరుకులు పంపిణీ

**ఉదయగిరి ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం



గ్రామంలోని మహిమ వర్షిప్ చర్చ్ ఆవరణంలో చిన్నారులకు, వితంతువులకు గురువారం నిత్యవసరకులు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ పాస్టర్ జాషువా డానియల్ సండే స్కూల్ చిన్న పిల్లలు, పేద పిల్లలు ఉన్నారని వారికి నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలని ఈఎంసీ ఫౌండేషన్ కి తెలియజేసిన క్రమంలో ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే చిన్న వయసు నుంచి విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకోవాలని, ముందు రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం...
# 90వ వార్షికోత్సవ వేడుకలు

**యాడికి ఏప్రిల్ 10 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నీలూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో 90వ వార్షికోత్సవ సందర్భంగా యాడికి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అందులో భాగంగా అనంతపురం జిల్లా యాడికి మండలం నందు 90వ వార్షికోత్సవం జరుపుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో యాడికి మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో చేనేత కార్మికులు మరియు మహిళా కార్మికులు పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంను జయప్రదం చేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత రంగం పెద్దది అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పై నిర్లక్ష్య వైఖరి వలన చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతకు కేటాయించిన రిజర్వేషన్లను అమలుపరచడంలో మరియు చేనేతలకు కేటాయించిన 11 రకాలను పవర్లూమ్ లలో తయారు చేయడం వలన చేనేత కార్మికులు తయారుచేసిన చీరలకు గిట్టుబాటు ధర లేకపోవడం చేనేత కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలు,ఆకలి చావులు చేసుకుంటున్న ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడా లేకపోవడం విచారకరమని తెలియజేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా



చేనేతల తలరాతలు మారడం లేదని అయితే గత ప్రభుత్వంలో నేతన్న నేస్తానికి గత ప్రభుత్వం 198 కోట్లు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించడం వలన కొంతవరకైనా ఉపయోగపడిందని అయితే ఈ ప్రభుత్వం లో 137 కోట్లు మాత్రమే చేనేతలకు కేటాయించడం చాలా బాధాకరంగా ఉందని తెలియజేశారు. సిపిఐ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలూరు లక్ష్మయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఎన్నికలలో 200 యూనిట్లు కరెంటు ఉచితంగా అమలు చేస్తామని ప్రచారంలో చెప్పిన విధంగా కూటమి ప్రభుత్వం అమలు చేయుటకు పూనుకోవడంతో హర్షించదగ్గ విషయమని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నేతల నేస్తం 24 వేల రూపాయలు కాకుండా వాటిని పెంచి 36వేల రూపాయలు అమలు చేస్తామని నారా లోకేష్ వాగ్దానం చేయడం జరిగింది. ఇంకా చేనేత స్త్రీ కార్మికులకు ప్రసూతి సమయంలో ఆరు నెలలు నెలకు కనీసం రెండువేల రూపాయలు ప్రకారం ఆరు నెలలు అలవెన్స్ పథకం తీసుకురావాలని ఇలాంటి పథకాలకు రాష్ట్ర బడ్జెట్లో రెండు వేల కోట్ల రూపాయల కేటాయించి చేనేతలను పరిపూర్ణంగా ఆదుకోవాలని సిపిఐ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలూరు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పామిశెట్టి గోవిందు,జిల్లా సహాయ కార్యదర్శి గుండా శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ పట్టణ కార్యదర్శి వేముల పాడు చిన్న కుల్లాయి రెడ్డి,పుట్లూరు చిన్న నరసింహులు, చారుగుండ్ల ఆంజనేయులు, రంగస్వామి, ఇంకా వెంగమ నాయుడు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరం

**ఏలూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్.** జిల్లా లోని బుట్టాయగూడెం మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించినటువంటి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం







మరియు వ్యాన్ ను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ,మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు , ఇల్లందులో మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య ,ట్రై కార్ చైర్మన్ బోరగం శ్రీనువాస్ ప్రారంభించారు.ఎం ఎల్ ఏ మాట్లాడుతూ ముందుగా ఆత్మ బంధువు సేవా సంఘం వారికి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారికి మన ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన ందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాన్సర్ అనేది భయంకరమైన జబ్బు అనే అపోహలో ఉన్నారు, అది వాస్తవం కాదు, దానికి సంబంధించి అనేకమైన మందులు ఉన్నాయి.వాటికన్నా ముందు మనం మన అలవాట్లు –పెద్దలురాంబాబు గారుచెప్పినట్టువంట గదిలోకూడా ఎగ్జాస్ట్ ఫ్యాన్ పెట్టుకోవడం, పొగాకుకు, సిగరెట్లకు మద్యపానానికి దూరంగా ఉండడం వల్ల క్యాన్సర్ అనే మహమ్మారి నుంచి బయటపడవచ్చుఅలాగే మా తరఫున గవర్నమెంట్ తరఫున పూర్తీ సాకారం ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, కార్యదర్శి రవి , సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ , పిఓ రామ్ నాయక్ ,కళాశాల ప్రిన్సిపల్ కుసుమ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్
# జన్మదిన వేడుకలు

**గోరంట్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్** జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ జన్మదిన వేడుకలు గోరంట్ల మండల పరిధిలోని చింతమాను పల్లి వద్ద గల మంజుల అనాధాశ్రమంలో



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధాశ్రమంలో జిఎం శేఖర్ కుటుంబ సభ్యులు బిజెపి నాయకులు అభిమానులు ఆశ్రమంలో ఉన్న వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అలాగే వృద్ధులకు పళ్ళు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం శేఖర్ మాట్లాడుతూ అనాధాశ్రమంలో అందరి మధ్యన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఇంత మంది పెద్దల ఆశీర్వాదం లభించటం నా అదృష్టం గా భావిస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ గ్యాలరీ అధినేత జిఎం సురేష్,బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, బొట్టు శ్రీనివాసులు, వెంకటాచలం, పూల గంగాధర్, షబ్బీర్, అశోక్ మాస్టర్, భజంత్రీ శంకర, జెకె జగన్, నరసింహులు,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌తో పట్టాదార్ పాస్ పుస్తకాల
# అనుసంధానం మర్చిపోకండి

**గుంతకల్లు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండలం లోని ప్రతి రైతు పట్టాదార్ పాస్ పుస్తకాన్ని ఆధార్ తో అనుసంధానం ప్రతి రైతు చేసుకోవాలని మండలాధికారులు తెలియజేశారు. సంబంధిత వి.ఆర్.ఓ ను కలిసి ఆధార్ అనుసంధానం చేసుకొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు.మండలంలోని ప్రతి కార్డుదారు తన కార్డు లోని ప్రతి ఒక్క సభ్యుడు తన గ్రామ లేదా వార్డు ఎఫ్.పి షాప్ డీలర్ వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకోవాలి.చదువుల నిమిత్తము మరియు వృత్తిరీత్యా వేరే ప్రదేశాలలో ఉండే ప్రతి కార్డులోని సభ్యులు రెండవ శనివారము మరియు ఆదివారము అలాగే సోమవారము మూడు రోజులు సెలవు దినాలుగా ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండలాధికారులు విజ్ఞప్తి చేశారు.ఒకవేళ ఎవరైనా ఈ కేవైసీ చేయించుకొని వారు రేషన్ తీసుకొనుటకు మరియు సంక్షేమ పథకాలకు అనర్హులు అవుతారని తెలిపారు. కావున కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్యం
# సక్రమంగా అందించండి

**హిందూపురం ఏప్రిల్ 10సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్.ఎల్.ఏ. వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ గురువారం





సందర్శించారు. రోగులను కలిసి వైద్యం ఎలా అందుతుంది నర్సులు సరైన ట్రీట్మెంట్ ఇస్తున్నారా, డాక్టర్లు సరైన సమయానికి వస్తున్నారా, అని ఆరా తీశారు. ఎమర్జెన్సీ నుండి అన్ని వార్డులు, కలియ తిరిగారు. అనంతరం సూపరింటెండెంట్ లింగప్పను కలిసి ఆసుపత్రి సమస్యలు వివరించారు. వైద్యులు సకాలంలో ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు అందించాలని కోరారు. అదేవి దంగా డయాలసిస్ కేంద్రం లో ఫ్యాన్ లు ఏసీ లు వెంటనే రిపేరి చేయించాలి అన్నారు. సిటీ స్కాన్ ను త్వరలోనే రిపేరు చేయించ డానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత నిర్వహణ మరింత మెరుగు పరచాలని, ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలలో అడ్మిట్ అయిన రోగులకు సరైన వైద్యం ఇవ్వాలని, డయాలసిస్ విభాగంలో అవసరమైనటువంటి ఏ సీ లు, ఫ్యాన్లు, మరి ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఆదేశించారు. డాక్టర్ల కొరతను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇంకనూ ఆసుపత్రి కి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎన్.బి.కె. ఫ్యాన్స్ అసోసియేషన్ కన్వీనర్ నంబూరి సతీష్, టీడీపీ నాయకులు సుమో సీనా తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు బిల్లుకు నిరసనగా బైక్ ర్యాలీ చేపట్టిన ముస్లిం సోదరులు

**యాడికి ఏప్రిల్ 10 సూర్య న్యూస్** మండల పరిధిలోని యాడికి, రాయల చెరువు, మసీదుల నుండి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వక్ఫ్ బోర్డు బిల్లును ఏకపక్షంగా ఆమోదించడానికి నిరసనగా మండలంలోని ముస్లిం సోదరులు బస్టాండ్ కూడలిలోని మానవహారంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం పురవీధుల గుండా బైకు ర్యాలీ నిర్వహించి తాడిపత్రి పట్టణంలోని సిద్ధి భాష దర్గా వద్ద ముస్లిం సోదరులు చేపట్టిన దీక్షలకు మద్దతుగా మండలంలోని పలు మసీదుల నుండి మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తాడిపత్రి పట్టణంలోని రిలే దీక్షకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు.అనంతరం చాంద్ భాషా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థను కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్ ను ఏకపక్షంగా ఆమోదించడాన్ని ముస్లిమ్ సోదరులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వానికి అన్ని రాజకీయ పార్టీలు వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ దొడ్డి దారిన పార్లమెంటులో ఆమోదించడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. దేశంలో నిరుద్యోగ సమస్య, ఆకలి చావులు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈ బిల్లు వల్ల పేద ముస్లింలకు న్యాయం జరుగుతుంది అని కేంద్రంలోని పెద్దలు చెప్పుచున్నారు కానీ



24 గంటలు ఒక వర్గం మీద దాడి చేస్తున్నారు. అటువంటిది ఆ వర్గానికి మంచి చేస్తామంటే హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు. అనంతరం జూటూరు రబ్బాని మాట్లాడుతూ కొంతమంది సోషల్ మీడియాలో దేశంలో ఏ స్థలాన్ని అయినా వక్ఫ్ బోర్డు కబ్జా చేసే అధికారాన్ని వక్ఫ్ కు గత ప్రభుత్వం ఇచ్చింది అని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అటువంటిది ఏమీ లేదు అంతా అబద్ధం వక్ఫ్ బోర్డు స్థలాలు ప్రభుత్వం ద్వారా సర్వే చేయబడి నిజంగా వక్ఫ్ భూమి అవునా కాదో నిర్ధారణ చేసుకున్నాకే ప్రభుత్వం వక్ఫ్ బోర్డు స్థలాలకు



ఆమోదంఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు మసీదుల మత గురువులు, మరియు సలీం భాషా, స్టార్ ఎలక్ట్రికల్ షరీఫ్, సులేమాన్, సెల్ పాయింట్ చాంద్ భాషా, హాజీ మస్తాన్, ఫిరోజ్ భాష, అచ్చుకట్ల భాష, హాజీ వలి, కోటవీధి షేక్ష, జాఫర్, పఠాన్ ఫారూఖ్, మొహమ్మద్, మిడుతురు షాను, చికెన్ వలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రపంచ హోమియో దినోత్సవం

**కర్నూలుఏప్రిల్ 10సూర్య న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు దయాల్ బాగ్ రాధాస్వామి సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ హోమియో దినోత్సవాన్ని






పురస్కరించుకొని ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని న్యాయ సేవ సదన్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జి. కబర్ది మరియు ఇతర న్యాయాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ మూర్తి మాట్లాడుతూ హోమియో వైద్యం ఉత్తమమైనదిగా అభివర్ణించారు. అలాగే ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత హోమియో శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ భాస్కర్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎండ కాలంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు హోమియో మందులను కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ఆయన చేతుల మీదుగా అందజేయడం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వైద్యాలన్నింటిలోకెల్లా హోమియో వైద్యం చాలా ఉత్తమమైనదని, చిన్నపాటి మందుతోనే తీవ్రమైన వ్యాధులను సైతం నయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన దయల్బాగ్ హోమియో కమిటీ వారిని ఆయన అభినందించారు. హోమియో వైద్యులు డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులను సైతం హోమియోలో చిన్నపాటి మందుతోనే నయం చేయవచ్చునని అలాగే నూరు శాతం సైడ్ ఎఫెక్టు లేని మందు హోమియో మాత్రమేనని తెలియజేశారు. ఈ హోమియో వైద్యాన్ని మొదటిగా జర్మనీకి చెందినటువంటి వైద్యుడు ఫెడరిక్ క్రిస్టియన్ శామ్యూల్ హనేమాన్ కనుగొన్నారని ఆయన జన్మదినాన్ని ప్రపంచ హోమియో పతి దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. తాను ఇటువంటి ఉచిత హోమియో సేవా కార్యక్రమాలను ఎన్నోసార్లు జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి న్యాయమూర్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు కోర్టులకు సంబంధించిన న్యాయమూర్తులు, కర్నూలు బార్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, ఎన్జీవో గంగాధర్ రెడ్డి న్యాయవాదులు మరియు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెమిస్టర్స్ పరీక్షల రిజిస్ట్రేషన్ నమోదు



**గుంతకల్లు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్కేపి ప్రభుత్వం డిగ్రీ కళాశాల (అటానమస్) గుంతకల్లు నందు మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పరీక్షల రిజిస్ట్రేషన్ జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ ఆర్.నాగరాజు తెలిపారు. విద్యార్థులు తమ పేరును ఆన్లైన్లో నమోదు చేసుకొని నిర్ణీత రుసుమును 15-04-2025 తేదీలోపు చెల్లించవలెనని తెలిపారు. రెండవ సెమిస్టర్ పరీక్షలు 05-05-2025 వ తేదీ నుండి ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఫీజు సకాలంలో చెల్లించాలని సూచించారు. కళాశాల కార్యాలయంలో లేదా నిర్దేశిత ఆన్లైన్ పోర్టల్ ద్వారా చెల్లింపులు చేయవచ్చునని డాక్టర్ ఏ.లక్ష్మయ్య తెలిపారు.

### భరత్ అతి చిన్న వయసులో

# మరణించడం బాధాకరం

**: పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి**

**పామిడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్** పట్టణంలో నారాయణస్వామి వీధికి చెందినటువంటి కాంట్రాక్టర్ ఎలక్ట్రీషన్ భరత్ కుమార్ విషయం తెలుసుకున్న టువంటి పామిడి పట్టణ



కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమైన విషయం ఎందుకంటే ఎవరికి ఎలక్ట్రీషన్ సమస్య ఉంటే పిలిచిన వెంటనే అందరికీ ఆప్యాయంగా పనిచేస్తున్న టువంటి మరణించడం చాలా బాధాకరమైన విషయమని సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మీసాల రామచంద్ర, చుక్కల సూరి,ఓబులేష్, గొర్ల సుంకన్న లాలెప్ప, ఓబులేష్, చిన్న రాయుడు,తదితరులు పాల్గొన్నారు.

### బిక్కవోలు మండలాన్ని అభివృద్ధి పథంలో...

# పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

**బిక్కవోలు ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండలాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి మండల ప్రజలు ప్రశంసల జల్లు





కురిపిస్తున్నారు వివరాల్లోకెళ్తే బిక్కవోలు మండలం గత ప్రభుత్వ కాలంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించిన వాటి నుండి బిక్కవోలు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బలభద్రపురంలో 37.37లక్షల రూపాయలతో నిర్మించిన 5 సీసీ రోడ్లు,40 లక్షల రూపాయలతో నిర్మించబోయే 4 సీసీ రోడ్లు కు నిర్మాణానికి శంకస్థాపన,బలభద్రపుర%శీ%లో ఐటిసి వారి సౌజన్యం తో 6.50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన "అంగన్వాడీ మోడల్ స్కూల్ " రైతు సేవా కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తొస్సిపూడి లో 10.27 లక్షల రూపాయలతో 4 సీసీ రోడ్లును తొస్సిపూడి లో 10.27 లక్షల రూపాయలతో 4 సీసీ రోడ్లును తొస్సిపూడి లో మరో ప్రక్క20 లక్షల రూపాయలతో నిర్మించబోయే 3 సీసీ రోడ్ల నిర్మాణానికి శంకస్థాపన కాపవరంలో 38.43 లక్షల రూపాయలతో 8 సీసీ రోడ్లును కాపవరం లో మరొక చోట 20.60 లక్షల రూపాయలతో నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన పందలపాకలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పందలపాకలో 16 ఎకరాల కాలనీలో 65 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం తో మండలంలోని ప్రజలు హర్షద్వానాలతో నల్లమిల్లికి జై జైలు కొడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోహినీ అలంకారంలో శ్రీరామచంద్రులు దర్శనం

**కడప బ్యూరో ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో







రోజు గురువారం ఉదయం మోహినీ అలంకారంలో రాముల వారు జగన్మోహనాకారుడిగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మోహినీ అవతార వృత్తాంతం భాగవతం లో రమణీయంగా వర్ణింపబడింది. దేవతలు,రాక్షసులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుంది.దానిని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించి, దేవతలకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కానివారు ఆ మాయలో ఉంటారనీ తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో రాములవారు ప్రకటిస్తున్నారు. వాహన సేవలో ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపర్నెండెంట్ హను మంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### వడ్డే శివ మృతదేహానికి నివాళులర్పించిన

# మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేందర్ గౌడ్

**పామిడి మార్చి 10 సూర్య న్యూస్** పట్టణంలో నివాసముంటున్న వంటి ప్రధాన కార్యదర్శి వడ్డే శివ గత కొద్ది రోజుల కిందట యాక్సిడెంట్ లో ప్రమాదం జరిగి మెరుగైన వైద్యం



కోసం హైదరాబాద్ కి వైద్యులు చికిత్స చేసిన ఫలితం లేకుండా పోయింది మరణించారు. గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు ఆర్ జితేందర్ గౌడ్ పామిడి మండల ప్రధాన కార్యదర్శి వడ్డే శివ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ పార్టీ కోసం ప్రాణం ఉన్నంతవరకు ఎనలేని కృషి చేశారు పార్టీ క్రమశిక్షణ ఎక్కడా తప్పకుండా ప్రాణమున్నంత వరకు పనిచేశారు శివ మృతి పార్టీకి తీరని లోటని దిగ్భ్రాంతం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ ,ఉప్పర రామాంజనేయులు మాధవ, మస్తాన్,డాబా రామంజి,దూద్ పిరా,షేక్షావలి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించారు.

# ఉపాధి వేతనాలు ఇప్పించండి మహాప్రభో

**పగిడ్యాల ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** మండలం లోని పాత ముచ్చుమరి గ్రామంలో ఉపాధి కూలీలకు 8 వారాలుగా కూలి డబ్బులు చెల్లించకపోవడంతో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కూలీలు విన్నూ తంగా నిరసన



తెలిపారు, వెంటనే డబ్బులు జమ చేయాలని చేతులు జోడించి వేడుకున్నారు, ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి, పక్కిరి సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు టి , గోపాలకృష్ణ మాట్లాడుతూ పనిచేస్తే గాని పూట గడవని ఉపాధి కూలీలకు ఇన్ని రోజులపాటు కూలి డబ్బులు చెల్లించకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు, ఉపాధి కూలీల రోజువారి వేతనాన్ని కేవలం రూ, 7 పెంచడం విడ్డూరంగా ఉందన్నారు, గతంలో తట్ట, గడ్డపార, నీళ్లు ,ట్రావెలింగ్ అలవెన్స్ లు ఇచ్చేవారని ఇప్పుడు వాటికి కోత వేసి 7 ఇచ్చినట్లు ప్రకటించడం దారుణం అన్నారు ,అసలు చేసిన పనికే నెలల తరబడి డబ్బులు ఇవ్వని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని మండిపడ్డారు వేతనాలు చెల్లించకపోతే గడ్డి తిని బ్రతకాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, నారాయణ, పద్మయ్య ,విజయ్ ,హుస్సేన్ అమ్మ ,నాగమ్మ ,శివమ్మ, మరియమ్మ ,మద్దమ్మ, పద్మావతి ,తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత గోప్యతను బజారుకీడుస్తున్న

# పరిణామాలపై చింతిస్తున్నాం

**: ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి**

**మహబూబాబాద్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండలంలో గత మూడు, నాలుగు రోజుల నుండి కొంతమంది పని కట్టుకొని ఇసుక మాఫియా మాటున దొంగ చాటుగా ప్రెస్ క్లబ్ కు వచ్చి మాట్లాడుదామని నటిస్తూ మా మాటలను, మా వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తూ, వారికి



పనికి తోడ్పాటు విషయములో, వారికి అనుకూలంగా మాట్లాడుతున్నట్లు నటిస్తూ, ప్రెస్ క్లబ్ లోని రెండు , ప్రధాన పత్రిక లను టార్గెట్స్ చేస్తూ, పత్రిక విలేకరులను మాటల్లోకి దింపి విలేకరుల మాటలను రికార్డు చేసి వారి మాటలు రికార్డు లలో లేకుండా చూసుకొని కల్పితాలతో,సోషల్ మీడియాలో బాగా వైరల్ కావడంతో గురువారం బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. జరిగిన పరిణామాలపై చింతిస్తున్నామని తెలిపారు .మేము అనని మాటలను కొన్ని కల్పితాలుగా మారుస్తూ,మాటలు ఫ్లో లో ఒక వేళ మీ గురించి మాట్లాడినా అధికారుల ,ఇతర వ్యక్తుల ,కులాల పై ఆరోపణలు చేసిన ట్లు మా దృష్టికి వచ్చింది.దీని వెనుక కొంత మంది పని కట్టుకొని కుట్ర కోణంతో కొంతమంది కొన్ని పత్రికల,వారి పేర్లు ఉచ్చరిస్తూ ప్రచారం చేశారు. ఈ పరిణామాలపై చింతిస్తూ, కొంత మంది అధికారులను,ఇతరులను క్షమించమని కోరుతూ, మరోసారి ఇలాంటి కార్యక్రమాలకు పునారావృతం కాకుండా జాగ్రత్త పడతామని మనస్ఫూర్తిగా క్షమాపణలు వేడుకుంటున్నాం .ఇప్పటికైనా మండలంలో శాంతిభద్రతల విషయంలో పోలీసు వారికి సహకరించి ఇతర అధికారులకు సహకరించి, మా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఈ విషయంపై సమిసివ పోవాలని కోరుకుంటూ, మరోసారి సోషల్ మీడియాలో వైరల్ చేస్తే లీగల్ గా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు వెంకట్రావు, కపిల్, మంగు, ఇంద్రారెడ్డి,జిలానీ,వినయ్, యాకూబ్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

**క్లబ్ మాదంటే సహించేది లేదు:లీగల్ గా యాక్షన్ తీసుకుంటాం...** బయ్యారం ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ -348/2021 మాదే అంటూ ప్రెస్ క్లబ్ మాది అంటూ ఒక్క పేజి క్యాలెండర్ తో ఓఅధికారి ముందు ఈనెల 9న హడావుడిగా హంగామా,షో చెసి ఆవిష్కరించడం పై ప్రెస్ క్లబ్ ముఖ్య నాయకులు మండి పడ్డారు.దీనిపై లీగల్ గా సర్వ్ హక్కుల సంకపల్లి సుమన్ రెడ్డి అధ్యక్షతన పాలక వర్గం నకు ఉన్నాయని, బుదవారం బయ్యారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కె.తిరుపతి డాక్యుమెంటరీ తో కూడిన పత్రాలు పిర్యాదు అందించినట్లు తెలిపారు. తదుపరి క్లబ్ పై దుష్ప్రచారాన్ని అరికట్టడం కోసం లీగల్గా లీగల్ సెల్ ను ఆశ్రయిస్తాం.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ టౌన్ కార్యదర్శి గుండ్ల రాకేష్

**మహబూబాబాద్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను 2025 ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని జేఎన్టీయూ కళాశాలలో మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణలో పోరాడుతుంది అని అన్నారు. విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా నడిపిస్తుందని నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యరంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చి అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతన విద్యా విధానం- 2020 తీసుకువస్తుందన్నారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యరంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను




విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండిరగ్ స్కాలర్షిప్స్ ఫీజురీయంబర్స్ విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, స్వంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కారం చేయాలని నిరంతరం పోరాడుతుందన్నారు. కేవలం పోరాటాలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని ఖమ్మంలో వరదలు వచ్చిన సందర్భంలో వాలంటీర్లుగా సేవలు అందిచారు. కరోనా సందర్భంలో రెడ్ వాలంటీర్లు పేరుతో ఐసోలేషన్ కేంద్రాలలో సేవలు అందించరు. కరోనా బాధితులకు భోజనాలు అందించి సేవ కార్యక్రమాలు నిర్వహించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకు, అనేక అంశాలపై అవగాహన సదస్సులు, మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్టులు, రక్తదాన శిబిరాలు, శ్రమదానాలను నిర్వహిస్తుంది. విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయోద్యమ వీరుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా సెమినార్లు, బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. శ్రమ సంస్కృతి లో భాగంగా కార్మికుల, వ్యవసాయ కార్మిక, రైతాంగ పోరాటాలలోనూ పాల్గొంటూ వారికి మద్దతుగా నిలుస్తుంది. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని, కులనిర్మూలన, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి పరిరక్షణకై పాటుపడుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ 5వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, మేధావులు, సామాజిక వేత్తలు అందరూ కలసి జయప్రదం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మహబుబాబాద్ పట్టణ నాయకులు మహేష్, వినోద్, ప్రమోద్,ప్రకాశ్,పంకాజ్ , మహేష్ పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### వీర హనుమాన్ విజయాత్ర ను

## విజయవంతం చేయండి : రాయల్ రంగ



**గుంతకల్లు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రేపు 12వ తేదీన శనివారం ఉదయం 09:00 గం బైక్ ర్యాలీలో పాల్గొనవలసిందిగా రాయల్ రంగ కోరడమైనది. రాయల్ రంగ మాట్లాడుతూ పాత గుంతకల్లు బీరప్ప గుడి దగ్గర నుంచి కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం వరుకు హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీకి ప్రతి ఒక్క హిందూ బంధువులందరు భారీ సంఖ్యతో హాజరై ర్యాలీని విజయవంతం చేసి శ్రీ ఆంజనేయస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని రాయల్ రంగా తెలియజేశారు.

### విద్యతోనే భావి తరాలకు

## బంగారు బాట

### వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్

**చర్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** విద్యతోనే భవిష్యత్ తరాలకు బంగారుబాట పడుతుందని వనవాసీ కల్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావు తన తండ్రి గాదంశెట్టి బాల నర్సింహం వర్ధంతి సందర్భంగా చర్లలోని




వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు వితరణ అందచేసారు. గురువారం స్ధానిక కొమరం భీం విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నర్సింహారావు కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజన ఏర్పాట్లు, మిఠాయిలు, పండ్లను వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ పేద విద్యార్ధుల చదువులను దాతలు చేస్తున్న సహకారం మరువ లేనిదని అన్నారు. వనవాసీ విద్యార్ధి నిలయాలకు ప్రభుత్వం, కార్పోరేట్ శక్తుల నుండి భారీగా విరాళాలు రావని, ఒకవేళ అటువంటి వారు ఇచ్చినా సంస్ధ తీసుకోదని వెల్లడించారు. కేవలం స్ధానికంగా గల దాతల సహకారంతోనే సంస్ధ నిర్వహణకు ఉపయోగిస్తామని స్పష్టం చేసారు. చర్ల మండల ప్రజలు ఎంతో దాణగుణం ఉన్న వారని ప్రశంసించారు. విద్యార్ధుల ఉన్నతిలో స్ధానిక దాతలు సహకారం అందించడం అబినందనీయమన్నారు. గాదంశెట్టి కుటుంబం సంస్ధకు ఎంతగానో సహకరిస్తోందని సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్ధులు సైతం దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదవి ఉన్నత స్ధితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఒక్క తరం చదివి ఉద్యోగంలో స్ధిర పడితే భావి తరాలు సైతం ఉన్నతులుగా ఉంటారని పేర్కొన్నారు. అందుకే ప్రతి విద్యార్ధి కష్టపడి చదవాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్ధులకు వితరణ అందించిన గాదంశెట్టి నర్సింహారావు కుటుంబానికి నిలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

### మహిళల ఆర్థిక స్వయం ఉపాధి

## కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి సవిత**

**గోరంట్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** రాష్ట్ర మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాదే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివ సవితమ్మ తెలిపారు. గోరంట్ల పట్టణంలోని సచివాలయం 4 నందు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవితమ్మ మాట్లాడుతు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన బీసీల మహిళలందరికీ ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తాంమని గోరంట్ల మండల వ్యాప్తంగా 6 కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, 90 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని ,శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా








కుట్టు మిషన్లు అందజేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు.ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రంలో పరిపాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గోరంట్ల మండల వ్యాప్తంగా ఇప్పటికే 7.65 కోట్ల రూపాయలతో 81 సి సి రోడ్లు, పూర్తి చేశామని ,77 గోకులం షెడ్లు పూర్తి చేశామని,అదేవిధంగా బీసీ హాస్టల్ రిపేర్ కోసం 27 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయన్నారు. మండల వ్యాప్తంగా 7 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద భాదితులకు అందచేసామని, జలజీవన్ మిషన్ లో బాగంగా 14 కోట్ల రూపాయలతో మండలం వ్యాప్తంగా ఇంటింటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. అలాగేత్వరలో కొలిమిపల్లి నుండి గుంటిపల్లి గ్రామం వరకు ,అదేవిదంగా ఎర్రయగారిపల్లి నుండి మేరెడ్డిపల్లి గ్రామం రోడ్ పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథరెడ్డి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, పచ్చ అశోక్, ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్, బీరే వేణుగోపాల్ రాయల్,గిరిధర్ గౌడ్, వార్డు మెంబర్ నాగరాజు, కురుమల జయరాం, వృషభ దేవుడు, అనుమోలు హరి, మండల తాసిల్దార్ మారుతి, ఎంపీడీవో నరేంద్ర కుమార్, సిఐ బోయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్యం పై అలసత్వం వద్దు

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

**వేంపల్లి ఏప్రిల్ 10సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం పై వైద్యశాఖ అధికారులు అలసత్వం చూపకుండా వైద్య సేవలు అందించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు భాజపా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) లో భాగంగా పాములూరు గ్రామంలో వున్న విలేజ్ హెల్త్ సెంటర్ ను పరిశీలించి అనంతరం అక్కడి ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్( అందరి అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని)దేశ సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. అంత్యోదయ సిద్ధాంతం అంటే సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడమే ద్యేయం గా మోడీ పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 90శాతం నిధులు సర్పంచ్ ల ఖాతాల్లో వేయడం జరుగుతుందని చెప్పారు డబుల్ ఇంజన్ సర్కార్ తో



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ది పొందాలని అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా ఇల్లు, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ప్రతి ఏడాది పెట్టుబడి సాయం కింద ఆరు వేల రూపాయలు, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన బ్యాంకింగ్ సేవలకు ప్రాప్యత కల్పించడం ద్వారా ఆర్థిక చేరికను పెంచడం, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ తయారీ మరియు పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆయుష్మాన్ భారత్ ద్వారా బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్య భీమా కవరేజ్ చేయడం,వంటి అనేక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ధీరుడు మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, దేవిరెడ్డి శసేంద్ర కుమార్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

### పొదుపు మహిళలు పలు విషయాలపై

## జాగ్రత్తలు వహించాలి:సిఐ.ప్రసాదరావు

**శ్రీశైలం ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** శ్రీశైలంలో పొదుపు సంఘాల మహిళలకు స్థానిక మల్లికార్జున సదన్ నందు గురువారము రోజున శ్రీశైలం పోలీస్ స్టేషన్ సిఐ ప్రసాదరావు పలు విషయాలపై జాగ్రత్తలు వహించాలని అవగాహనను కల్పిస్తూ మాట్లాడారు. ప్రధానంగా పొదుపు మహిళల గ్రూపు లీడర్లుగా ఉన్నవారు సరిగా పొదుపు కట్టకపోవడం, బుక్ కీపర్సు మహిళలు కట్టిన పొదుపు డబ్బులను సరిగా బ్యాంకులో జమ చేయకపోవడం వలన అవకతవక లపై జరిగిన నేపథ్యంలో ఈ సమావేశము నిర్ణయించడం ప్రధమ ఉద్దేశం అన్నా.రు అలాగే ఆన్లైన్ మోసాలు అనగా ఓటీపీ మోసాలు, జాబ్ ఫ్రాడ్స్,మ్యాట్రిమోనీ





ఫ్రాడ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే మహిళలు బాల్య వివాహాలపై వాటి వలన కలుగు అనార్థాల గురించి మహిళలకు వివరించడం జరిగింది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పిల్లలకు పరీక్షలు అయిపోయిన తర్వాత కృష్ణా నదిలోకి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లకుండా చెప్పవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉన్నదని సూచించారు. పొదుపు మహిళల ఇంటిలో భర్త గాని, పిల్లలు గాని బెట్టింగ్ యాప్స్ బారిన పడకుండా జాగ్రత్తగా మెలగాలని అన్నారు. అలాగే భర్తలకు పిల్లలకు రోడ్ సేఫ్టీ గురించి మహిళలకు కొన్ని జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో పొదుపు ఏపీఎం మధుబాబు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

### లిబర్టీ చిల్డ్రన్స్ హెూమ్ లో చిన్నారుల మధ్య ఘనంగా

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్

## జన్మదిన వేడుకలు



**చింతలపూడి ఏప్రిల్ 10 సూర్య న్యూస్** పట్టణ బట్టువారిగూడెంలో ఉన్న లిబర్టీ చిల్డ్రన్స్ హెూమ్ లో చిన్నారుల మధ్య ఘనంగా ఎంపీ పుట్ట మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించిన



శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ శాసన సభ్యులు మాట్లాడుతూఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలు ఉన్నవారని ఎల్లపుడు ప్రజల గురించి వారి యొక్క అభివృద్ధి గురించి తపన కలిగివున్నారని, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఆశిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టినరోజు శుభాకాంక్షలు ఎంపీ అన్న అని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసారు, అనంతరం కేక్ కట్ చేసి స్థానిక పట్టణ మరియు మండల కూటమి నాయకులతో కలసి భోజనాలు ఏర్పాటు చేశారు.

### ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను

## పరిష్కరించాలి

**హిందూపురం ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా ట్రాన్ పోర్ట్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జోనల్ కార్యదర్శి ఎం చెన్నారెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1/19 సర్కులర్ యధావిధిగా అమలు చేసి ఉద్యోగ



భద్రత కల్పించాలని మెరుగైన ఈ హెచ్ ఎస్ విధానాన్ని అమలు చేయాలనీ, మెడికల్ లీవ్ కమిటేషన్ ఇచ్చి ప్రతి నెల జీతం ఇవ్వాలని, మహిళా కండక్టర్ ల సమస్యలు పరిష్కరించాలని, గ్యారేజ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, మహిళలు కి చైల్డ్ కేర్ సెలవులు ఇచ్చి న్యాయం చెయ్యాలని, అన్ని సమస్యలు పరిష్కారం చెయ్యాలని లేని ఎడల రాష్ట్ర కమిటీ ఆదేశాలు పాటించి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేస్తామని వారు ఆదేశించారు. ఎ కార్యక్రమము అయినా డిపో కమిటీ చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి, రీజినల్ జాయింట్ సెక్రెటరీ విజయలక్ష్మి ,రీజినల్ ఉపాధ్యక్షులు వలి సాబ్ , డిపో అధ్యక్షులు రంగనాథ్ , డిపో కార్యదర్శి వెంకటేష్ ,డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ , డిపో ట్రెజరర్ రవిచంద్ర ,గ్యారేజ్ అధ్యక్షులు రాంప్రసాద్ ,గ్యారేజ్ కార్యదర్శి రవికుమార్ ,పెద్ద ఎత్తున డిపో నాయకులు ఉద్యోగులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### గ్యాస్ బండ భారాలు మోయలేం...

## నిరసన చేపట్టిన సి.పి.ఎం పార్టీ

**చిలమత్తూరు ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురవారం మండల కేంద్రంలో కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్,





డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని ఆటోకి తాడు కట్టి లాగుతూ తలపై సిలిండర్ పెట్టుకుని సీపీఎం నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. 'మేము భారాలు మోయలేం' అంటూ ఖాళీ గ్యాస్ సిలిండర్లను ప్రదర్శిస్తూ, ఆటో కి తాడు కట్టి లాగుతూ నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్బంగా ఆటో కార్మికులు, ప్రజలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు పెను భారంగా మారిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ఒకేసారి రూ.50 పెంచి ప్రజలపై పెనుభారం మోపారన్నారు. మోదీ ప్రభుత్వం అవలంబిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సిపిఎం నాయకులు రామచంద్ర మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.250 ఉన్న గ్యాస్ ధరను రూ.900కు పెంచిందన్నారు. గ్యాస్ ధరతో పాటు డీజిల్, పెట్రోల్, నిత్యావసర సరుకులు పెద్ద ఎత్తున పెంచారని విమర్శించారు.ఈ కార్యక్రమం లో సిపియం మండల కార్యదర్శి బాలపురం వెంకటేష్, రామచంద్ర, మంజునథ్, నరసింహ,చరణ్,భూమ రెడ్డి, రహమత్తుల్లా, నాగరాజు,రజీయా బాను,సావిత్రమ్మ, ఆదిలక్ష్మమ్మ, నరసమ్మ,ఆంజి, ఆటో కార్మికులు రామాంజి,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం

### సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం...ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్** పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలతో వారు మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉంది అని అడగడంతో గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయేవాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నాం అని సంతోషం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి ఉత్తమ్





కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపునిండా తృప్తిగా తింటున్నాను అని చెప్తుండడం చాలా సంతోషంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుంది అని పేర్కొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

:వైసీపీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ తన్నీరు

**జగ్గయ్యపేట ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో గత 20 రోజులుగా రైతులు వరి కోతలు మొదలుపెట్టారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల్లో అమ్మకాలు చేసుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జీపీఎస్ ఉన్నటువంటి వాహనాల్లోనే ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకు తరలించాలని చెప్పటంతో రైతులకు అలాంటి వాహనాలు పెద్ద తలనొప్పిగా మారాయన్నారు. రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే వాహనాలను ఏర్పాటు చేసి రైతు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని రైతులకు నష్టం జరిగితే విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ద్వారా వైసిపి ప్రభుత్వం అందించిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో రూ.20 వేలు పెట్టుబడి సహాయం అందిస్తానని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం రిక్తహస్తం చూపుతోందన్నారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలు లేక అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు అందించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పఠాన్ హాఫిజున్నిసా ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జవ్వాజి నరసింహారావు, నియోజకవర్గ అంగన్ వాడి విభాగ అధ్యక్షురాలు, ధారావత్ శ్యామల, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ రాజు, పట్టణ ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఫైర్ సేఫ్టీని పాటించాలి

:ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట ఏప్రిల్10 సూర్య న్యూస్ :** వేసవిలో తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీని పాటించాలని జగ్గయ్యపేట ఫైర్ ఆఫీసర్ కూచిపూడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో గల అగ్ని ప్రమాదం నివారణ శాఖ గణనీయమైన సేవలందించిందన్నారు. 2024 మార్చి నెల నుండి 31 ఏప్రియల్ 2025 వరకు 135 అగ్ని ప్రమాదాలను నివారించ గలిగామని,తద్వారా సుమారు 40 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరగే ప్రమాదం నుండి 20 కోట్ల రూపాయల ఆస్తి నష్టాని తగ్గించగలిగామని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ తెలియజేశారు, ఫ్యాక్టరీల్లో జరిగిన ప్రధాన కేసులలో అగ్ని ప్రమాద మంటలను ఆర్పివేయడం జరిగిందని,రిస్క్యూ ప్రమాదాల నివారణ వల్ల 50 మంది ప్రాణాలను కాపాడటం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇండస్ట్రీస్,హాస్పిటల్స్,మాల్స్,పాఠశాలలు, కళాశాలలో,కమర్షియల్ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందుగా ప్రభుత్వం నుండి ఫైర్ సేఫ్టీ అనుమతులు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కోరారు. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటిని,పెట్రోల్ బంక్ లలో ఫోం ని ప్రతి చోట అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. పొలాలలో మంటల వల్ల ఇతర పంటలకు నష్టం కలగకుండా చూడాలని ఆయన రైతులకు తెలియజేశారు. దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు కరెంట్ బోర్డు లో మెయిన్స్,యంసిబి లను ఆపి వేయాలని అన్నారు. గ్యాస్ సిలెండర్ ని ఫుల్ బండ ఇంటికి వచ్చినప్పుడు ఖచ్చితంగా మూత సీల్ తీసి లీకెజ్ లు ఏమైన ఉన్నాయని గమనించాలని,రెగ్యులేటర్ వద్ద గ్యాస్ రాకుండా ఆపి వేయాలని అన్నారు అగ్ని ప్రమాదం వల్ల జరిగే నష్టాల కన్న ముందస్తుగా ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకొని ఆచరిస్తే ప్రమాదాలు పూర్తి స్థాయిలో నివారించ గలమని అన్నారు. వేసవి సెలవులలో పిల్లలు అవగాహన లేని వ్యక్తులతో ఈతలకి వెళ్లి ప్రాణాలను బలి చేసుకోవడం కన్న కోచింగ్ వద్ద ఈత నేర్చుకొని ప్రాణాలను కాపాడుకోవాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఆలోచించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.



# దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రం

**జగ్గయ్యపేట ఏప్రిల్10 సూర్య న్యూస్ :** రాష్ట వయో వృద్ధుల సహాయ సంచాలకులు కామరాజు ను జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. దివ్యాంగులకు సంభందించిన సమస్యలు గురించి చర్చించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో 40 మంది దివ్యాంగులకు బ్యాటరీ సైకిల్స్ అవసరం అని దానికి సంబందించిన దరఖాస్తులను ఉమామహేశ్వరరావు కామరాజుకు అందించారు. విజయవాడ వరకు వచ్చి దివ్యాంగుల పట్ల చూపిస్తున్న ఆసక్తికి అధ్యక్షులు ఉమా మహేశ్వరరావును సహాయ సంచాలకులు కామరాజు అభినందించారు.



# తల్లీ,బిడ్డల సంరక్షణపై అవగాహన సదస్సు

**జగ్గయ్యపేట ఏప్రిల్10 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు మండలం ఆనిగండ్లపాడు గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ చిలకల్లు ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఏసిడీపీఓ నాగమణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఏడవ పౌష్టికాహార



పక్షోత్సవాల కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు అవసరమైన సూచనలు చేశారు. తల్లులు, పిల్లలకు పాలు ఎంత ఇవ్వాలి అనే విషయం తోపాటు బిడ్డ సంరక్షణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు వివరించారు. అంగన్వాడి టీచర్లు వెల్ఫేర్ ఎమ్మెస్ కేలు ఎం ఎల్ పి హెచ్ ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి

**పిఎస్ సి & కెవిఎస్ సి లో మెగా జాబ్ మేళా...మెగా జాబ్ మేళాలో 14 కంపెనీలు..రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే







లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని పిఎస్సి & కెవిఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ జి రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో 14 పేరెన్నిక కంపెనీలో పాల్గొని దాదాపు 589 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత నిరుత్సాహపడకుండా ప్రతినెల జాబ్ మేళాను నిర్వహిస్తామని ఆసక్తిగల నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణను పెంపొందించు కోవాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. తనకు తెలిసిన హైదరాబాద్ కంపెనీ యాజమాన్యాలు కూడా జాబ్ మేళా నిర్వహించేందుకు ఉత్సాహం చూపుతున్నారని మంత్రి ఈ సందర్భంగా అన్నారు అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఆసక్తికర రంగాలలో నైపుణ్యం గల శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. మెగా జాబ్ మేళాలో పాల్గొనే అవకాశాన్ని నిరుద్యోగ యువత చక్కగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువత తనకు నచ్చిన రంగంలో అన్ని అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసుకుంటే అంతే అనర్గళంగా మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. సంబంధిత రంగంలోని అన్ని అంశాలను ఆకలింపు చేసుకుంటే ఎవరైనా ప్రశ్నిస్తే తడుముకోకుండా సమాధానం ఇవ్వగలగరన్నారు. ఉమ్మడి సమావేశాల్లో భాగస్వాములయితే ఎప్పుడుకప్పుడు పరిస్థితులకు అనుగుణంగా సమాచారాన్ని సేకరించుకునే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు కోర్ సబ్జెక్టులలో కమాండ్ రోల్ ఉండడంతో పాటు అదనపు నైపుణ్యముల శిక్షణను తీసుకుంటే పోటీ పరీక్షలలో నెగ్గుక రాగలరని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పోటీ పరీక్షలు ఎలా ఉన్నాయనేది విశ్లేషించుకుని డిమాండ్ ను అనుసరించి అనునిత్యం నైపుణ్యతను పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి నుండి పీజీ వరకు 1500 మంది పాల్గొంటున్నారని అభ్యర్థుల సామర్థ్యాన్ని బట్టి సంబంధిత కంపెనీలు ఎంపిక చేసుకుంటాయన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని మధ్యలో నిలిపేయకుండా నిరంతరాయంగా కొనసాగించేలా కృత నిశ్చయంతో ఉండాలని కలెక్టర్ సూచించారు. యువతకు ఉన్న సామర్థ్యంలో స్థిరత్వం వచ్చేంతవరకు కష్టపడుతూనే ఉండాలని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో తల్లిదండ్రులకు భారం కాకూడదన్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొనేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకొని అభివృద్ధి దిశలో పయనించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ వెల్లడించారు. మెగా జాబ్ మేళాలో అరబిందో ఫార్మసీ, అపోలో ఫార్మసీ,అమెజాన్, ఆల్ డిక్సన్ టెక్నాలజీస్, రేస్ డైరెక్ట్ సర్వీసెస్, నవత ట్రాన్స్పోర్ట్, పేటీఎం, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూజన్ మైక్రోఫైనాన్స్, మాళవిక డెవలపర్స్, ఫాక్స్ కాన్, ఈ ప్యాక్ టెక్నాలజీస్, ఫ్యూచర్ ప్రాపర్టీ సొల్యూషన్స్ కంపెనీ యాజమాన్యాలతో పాటు డిఎస్డిఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సోమశివారెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జెకెసి కోఆర్డినేటర్ పార్వతి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలి

**సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు**

**చర్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో, నిరసన కార్యక్రమం




చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చ రామా రావు , మాట్లాడారు. బీజేపీ ప్రభ త్వం వచ్చిన తర్వత ప్రధాన మంత్రి మోదీ గ్యాస్ ధరలు పెంచుతూ మహిళల పై భారాలు మోపుతున్నా రని అన్నారు. ఒక వైపు గ్యాస్ సబ్సిడీ చెపుతూ నే పూర్తిగాఅమలుకాకుండానే మరో వైపు గ్యాస్ ధరలు పెంచి మహిళను ఇబ్బందికి గురి చేస్తున్నా రన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా పెంచుకుంటూ పోతే మహిళలు అందరూ ఏకం అయ్యి బీజేపీ ప్రభుత్వం బుద్ధి చెప్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు మహిళా సమస్యలను, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే దానిలో విఫలం అయ్యాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే 6 గారంటీలు ఇస్తామని మహిళలకు హామీ ఇచ్చి, అధికారంలోకి విద్యాక పథకాలు మర్చిపోయాడ న్నారు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, లేకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ ధరల వల్ల ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికే ఫ్రి బస్సులతో ఆటో డ్రైవర్ల జీవితం అయోమయం అయిందని ఇప్పుడు పెంచిన పెట్రోల్ ధరలతో ఆటో డ్రైవర్ల జీవితం రోడ్డున పడుతుందని తక్షణమే ఆటో డ్రైవర్ ఇస్తానన్న 12000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అందించాలని లేనియెడల డ్రైవర్లు అందరినీ ఏకం చేసి మరో ఉద్యమానికి నాంది పలుకుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పామర బాలాజీ, పొడుపుగంటి సమ్మక్క, కారం నరేష్, ఉడుగుల చారువాని వరదల వరలక్ష్మి, మండల నాయకులు పాముల సాంబశివరావు మిగతా నాలుగు పాల్గొన్నారు.

# రజకుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**విజయవాడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గం లోని రజకుల సమస్యలను పరిష్కరించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా రజక సాధికార కన్వీనర్ ముదిగొండ శివ వినతి పత్రం అందజేశారు. గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో రజక సంఘం నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన నేటికి రజకుల జీవన ప్రమాణాలు మెరుగు పడలేదని వారు ఉన్నత విద్యకు నోచుకోక సొంత గూడు లేక రజక వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పశ్చిమ ప్రగతి పైన ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యే సుజనా చౌదరి రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సుజనా మిత్రలను ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. రజకులకు సంబంధించిన వృత్తిపరమైన ఇతర సమస్యలను ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తామని ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ కన్వీనర్ నాంపల్లి కోటేశ్వరరావు, రజక సంఘం నేతలు చంద్రయ్య, నాగరాజు, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ, ఈశ్వర్, కంబాల దుర్గారావు , కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వద్దిపర్రు గ్రామంలో నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన

**పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో అమలాపురం – బొబ్బర్లంక ప్రధాన రహదారి నుండి రజకుల పేటకు వయా ఏటిగట్టు మీదుగా ఎంపీ లాడ్స్ (రాజ్యసభ) నిధుల నుంచి 50 లక్షల రూపాయల అంచనాలతో వేయనున్న నూతన తారు రోడ్డుకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు శంకుస్థాపన చేశారు. అలాగే గోదావరి గట్టు నుంచి ఎస్సీ కాలనీ మీదుగా వద్దిపర్రు పంచాయితీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిని అభివృద్ధి పరుచుటకు ఎంపీ లాడ్స్ (రాజ్యసభ) నుండి 50 లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సత్యానందరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కరుటూరి నరసింహారావు,కాయల జగన్నాధం,పి ఎస్ రాజు,జుజ్జవరపు శ్యామల హరిబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వంట గ్యాస్ ,పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం దుర్మార్గం

**: కల్లూరి వెంకటేశ్వరరావు**

**చర్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చర్ల మండల కేంద్రం లోని బస్టాండ్ సమీపంలో వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని నినదిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరివెంకటేశ్వరరావుమాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిలు ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంట గ్యాస్ ధరలు పెంచడం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం దుర్మార్గమని పేదలపై మహిళలపై గ్యాస్ భారం పేద వర్గాల పైన పెట్రోల్ డీజిల్ భారం .మోడీ బిజెపి యొక్కరాజనీతి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చమురు ధరలుతగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు వత్తాసు పలుకుతుందని అర్ధరాత్రి వంట గ్యాస్ ధర 50 రూపాయలు పెంచి పేదలపై భారం మోపి పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచి వీటిని ఆయా కంపెనీలే భరించాలని మంత్రివర్గం పేర్కొనటం దుర్మార్గమని ఏదో ఒక రోజు మరల పెట్రోల్ డీజిల్ ధరలు పెంచరనే గ్యారెంటీ లేదని అనుమానం వ్యక్తం చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానిగా 11 సంవత్సరాలు గడిచిపోయిందని 11 సంవత్సరాల లో పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై పెనుబారం మోపటానికి అనేకసార్లు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదల జీవన ప్రమాణాలు దెబ్బతీసే విధంగా మోడీ పాలన సాగుతుందని. పెట్టుబడిదారులకు బహుళ జాతి సంస్థలకు లాభం చేకూర్చే విధంగా మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అలాంటి విధానాలకు మోడీ స్వస్తి పలకాలని తక్షణమే వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఆందోళనలునిర్వహిస్తామని. హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, కనితి మంగమ్మ, కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, కోడి రెక్కల రాజారావు, కల్లూరి. సీతారాములు, మునిగిల రామారావు, కట్టం నాగేశ్వరరావు, నాగరాజు, నరసింహారావు, రమణ, మహేష్, తేజ, వెంకటరావు, శ్రీను, వెంకటేష్, మోహన్ రావు, సత్యనారాయణ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
# అంబేద్కర్ జయంతి

**రాయదుర్గం ఏప్రిల్ 10 సూర్య న్యూస్** రాయదుర్గం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వకృత్వ పోటీ మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ టి విజయలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ చేసినటువంటి కృషి ఆయన పడినటువంటి కష్టాలు మరియు మనం ఏదైతే స్వతంత్రంగా నివసిస్తున్నాము దానికి కావలసినటువంటి హక్కులు మరియు ఇతర రూల్స్ గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది ఆయన చేసిన కృషిని వర్ణించడం కూడా జరిగింది.ఈ పోటీలలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ భహుమతలు విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి ఓ డాక్టర్ ఏ ఎర్రన్న మరియు బి అకుల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏదైతే రాజ్యాంగ సృష్టికర్త చేసినటువంటి కృషిని మీరు అలవర్చుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకులు కే వీరేష్ , ఎస్ ఆదిల్ భాష మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## సహకార సంఘాల ద్వారా రైతులకు
# మెరుగైన సౌకర్యాలు అందించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**


**నంద్యాల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.



రాజకుమారి సహకార అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సహకార సమన్వ య అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య. నాబార్డ్ డి ?డిఎ సుబ్బారెడ్డి . జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా, మత్స్యశాఖ అధికారి రాఘవరెడ్డి, పశుసంవర్ధక అధికారి గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు గాను 51 సంఘాలలో కంప్యూటీకరణ పూర్తి అయిందని రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు సహకార అధికారులు, కో-ఆపరేటివ్ బ్యాంక్ అధికారులు సహకరించాలని ఆదేశించారు. మిగిలిన ఐదు పరపతి సంఘాలు వారం రోజులలో కంప్యూటీకరణ పూర్తి చేసి స్వాధీనం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. ఆరు పరపతి సంఘాలకు సంబంధించిన గోడౌన్లను వరల్డ్ లార్జెస్ట్ గ్రైన్ స్టోరేజ్ యూనిట్ గా మార్పు చేసేందుకు కమిటీ సభ్యులు అంగీకరించారని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా స్వాధీనం చేసిన 56 వ్యవసాయ పరపతి సంఘాలను రైతులకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులు భద్రపరచుకో వడానికి బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున రుసుము చెల్లించేలా గతంలో నిర్ణయించిన మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తద్వారా రైతులకు మేలు చేయడంతో పాటు సహకార సంఘాలు కూడా లాభాల బాటలో నడుస్తాయని కలెక్ట్ తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు వినియోగపడే విధంగా తీసుకొని వస్తే రైతాంగానికి మేలు చేసిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. పరపతి సంఘాలకు రోడ్డు సౌకర్యం లేని జాబితాను తనకు ఇవ్వాలని జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుండి ఈ పరపతి సంఘాలలో మాన్యువల్ గా కాకుండా ఆన్లైన్లో ద్వారా లావాదేవీలు జరగాలని కలెక్టర్ సూచించారు. పరపతి సంఘాల ద్వారా డ్రోన్ ల కొనుగోలుకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఉమర్ ఇంట తేనిటీ విందుకు
# హాజరైన మంత్రి సవితమ్మ

**గోరంట్ల ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** రాష్ట్ర చేనేత బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పట్టణ మైనార్టీ యువ నాయకుడు ఇంట తేనేటి విందుకు హాజరయ్యారు.పట్టణం లోని



ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభి చడానికి విచ్చేసిన మంత్రి కార్యక్రమం అనంతరం ఉమర్ ఆహ్వానం మేరకు అయన ఇంటికి వెళ్లి తేనేరు స్వీకరించారు.అయన కుటుంబ సభ్యులు లతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కార్యదర్శి అశ్వర్థరెడ్డి, బాలకృష్ణ చౌదరి,పచ్చ అశోక్, నరేష్, ఉత్తమ్ రెడ్డి నీడిమామిడి,నిమ్మల శ్రీధర్, అను మోలు హరి ,వృషభదేవుడు,చంద్ బాషా, కన్నారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గిన్నారు.

## శ్యామల సెంటర్‌లో గ్యాస్, పెట్రోల్, డీజిల్
# ధరలు తగ్గించాలి

**సిపిఎం తూర్పు గోదావరి జిల్లా కమిటీ డిమాండ్**

**రాజమహేంద్రవరం (సిటీ ) ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ఆగ్రహజ్వాలలు వ్యక్తమయ్యాయి. సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా ఆందోళన




కార్యక్రమాలు చేపట్టారు. పలుచోట్ల గ్యాస్ బండతో నిరసనలు తెలిపారని సిపిఎం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి టీ అరుణ్ మాట్లాడారు. పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.అరుణ్ మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్ తోపాటు ఇతర అన్ని రకాల ధరలు పెంచి ప్రజల నెత్తిన భారాలు మోపడమే సిఎం చంద్రబాబు చెపుతున్న పి-4 ఉద్దేశమని, ఇటువంటి భారాలకు వ్యతిరేకంగా సిపిఎం రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ పోరాటాల్లో ప్రజలు కలిసి రావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపిన గ్యాస్,ఇతర భారాలకు సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పూర్తి భాధ్యత వహించి ధరలు తగ్గించే దిశగా కేంద్రం పై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినా భారత దేశంలో చమురు ధరలు తగ్గకుండా పెంచడం దారుణమని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రాంపు సుంకంవిధానాల వలన ఆంధ్ర ప్రదేశ్ లో ప్రధాన పరిశ్రమలు రొయ్యల పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉందని దీనివలన అనేక మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు.కేంద్రం పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేసి పెట్రోలు,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్దకే ప్రజా పాలన ప్రభుత్వం

**ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం ఏప్రిల్ 10సూర్య న్యూస్:** రైతుల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.ఆత్రేయపురం లొల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల ద్వారా రబీ సీజన్ ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు.గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ధాన్యం ఎక్కడో సుదూర ప్రాంతాల మిల్లుకు తీసుకెళ్లేవారని గుర్తు చేసారు. సరైన పద్ధతి లేక ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.నానా కష్టాలు పడి ధాన్యం అమ్మితే ఆ సొమ్ము ఎప్పుడు వస్తాదో కూడా అర్థం కాని పరిస్థితి ఉందన్నారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లోనే రైతుల ధాన్యం రైతుల సమక్షంలోనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ధాన్యం సొమ్మును రైతుల ఖాతాల్లో వేయడానికి 48 గంటలు సమయం ఇచ్చినా కేవలం రెండు గంటల వ్యవధిలో సొమ్ములు జమ చేయడం జరిగిందని






చెప్పారు.ఈ రబీ సీజన్లో సాధారణ రకం ధాన్యం క్వింటాకు 2300 రూపాయలు,75 కేజీలకు 1725 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర ఇస్తున్నామన్నారు.అలాగే ఎ రకం గ్రేడ్ ధాన్యం క్వింటాకు 2320 రూపాయలు,75 కేజీలకు 1740 రూపాయలు కనీస మద్దతు ధర ఉందన్నారు.అంతే కాకుండా గోనె సంచుల,హమాలీ మరియు రవాణా చార్జీలను రైతుల ఖాతాల్లోకి చెల్లించే వెసులుబాటును కూటమి సర్కార్ కల్పించిందని తెలిపారు.రైతే రాజు అన్న మాటను నిజం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం, మండల తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట రామన్,దాట్ల సూర్యనారాయణ,కల్లూరి సత్తిపాండు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## డీఎం అండ్ హెచ్‌ఓ నిర్లక్ష్య వైఖరిపై
# గౌని ప్రతాపరెడ్డి ఫైర్

**డీఎం అండ్ హెచ్‌ఓ కు వారం టైం ఇస్తున్నాం**

**నకిలీ డాక్టర్లపై చర్యలు తీసుకోకపోతే తాను కేసు నమోదు చేయించడానికి సిద్ధం**

**రాయదుర్గం ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** పట్టణంలోని బీసీవై పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. నకిలీ డాక్టర్ల నిర్లక్ష్య వైద్యంతో పేద ప్రజలైన




ముగ్గురు చనిపోయినప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడంలో డిఎం అండ్ హెచ్వో పూర్తిగా విఫలం చెందిందని బీసీవై పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు, న్యాయ వాది గౌని ప్రతాపరెడ్డి విమర్శించారు. తూతూ మంత్రంగా గతంలో ఆ క్లినిక్ లకు శోకాజ్ నోటీసులు ఇచ్చి సీజ్ చేశామని చెప్పిన మరుసటి రోజు నుండే ఆ క్లినిక్లు యధాతథంగా ఏ విధంగా నిర్వహిస్తారో చెప్పాలని డిఎం అండ్ హెచ్వోను ఆయన ప్రశ్నించారు. ఇదంతా కూడా డిఎం అండ్ హెచ్వో నిర్లక్ష్యం వల్లనే జరుగుతోందని విమర్శించారు. 14 రోజుల్లోనే 10 నుండి 12 సార్లు తాను డిఎం అండ్ హెచ్ఓ కి కాల్ చేస్తే కనీసం సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో ఉండడం ఏంటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తాను డిఎం అండ్ హెచ్వోను కలిసి నకిలీ డాక్టర్ల సమాచారం మీ వద్ద ఉందా అని అడిగినప్పుడు మా క్రింది స్థాయి అధికారితో మాట్లాడి సమాచారం ఇస్తానని చెప్పి నేటికీ ఇవ్వలేదన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ప్రజల కష్టాలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తూనే ఉంటానని ఆయన పేర్కొన్నారు. గతంలో ఆర్ఎంపీలు అందించిన వైద్యం వికటించి ముగ్గురు ప్రాణాలు వదిలి చనిపోయినప్పటికీ డిఎం అండ్ హెచ్వో నిర్లక్ష్యం కారణంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా క్లినిక్లను నడుపుకుంటూ ధనార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. డి ఎం హెచ్ ఓ నకిలీ డాక్టర్లపై వారంలోపే చర్యలు తీసుకోకపోతే డిఎంహెచ్ఓపై కేసు నమోదు చేసే బాధ్యత తానే తీసుకుంటానని హెచ్చరించారు. పేద ప్రజల ప్రాణాలు అంటే అంత చులకనా అంటూ ఓ స్థాయిలో ఫైర్ అయ్యారు.

## ఉద్యోగుల మనోభావాలకు
# భంగం కలిగితే సహించం

**రాష్ట్ర బి.సి ఉపాధ్యాయ నేత డా.సందే మాధవరావు**

**గుంతకల్లు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో బాధ్యతగల ప్రభుత్వ అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ ఎంతో క్రమశిక్షణ గల ఓర్పు, నేర్పుతో ప్రభుత్వ ఉద్యోగులు



అంకితభావంతో పనిచేస్తున్నారు. అయితే ఇటీవల పోలీస్ శాఖకు సంబంధించిన ఉద్యోగులపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు వైకాపా నేతలు పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాటలతో చెప్పడానికి వీలు లేని విధంగా మాట్లాడడం చాలా బాధాకరం ఉద్యోగి ఎన్నో వ్యయ ప్రయాసలు ఎదుర్కొని రాజ్యాంగబద్ధంగా ,చట్ట బద్ధంగా ఉద్యోగ ధర్మం నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇవన్నీ మర్చిపోయి ఉద్యోగుల పట్ల విచక్షణారహితంగా మాట్లాడుతూ సమాజంలో మా హక్కులకు భంగం కలిగిస్తే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు అందరూ కలిసి భవిష్యత్తులో ఆందోళన చేపడుతూ మా హక్కులను కాపాడు కోగలం అని తెలియజేస్తున్నాం. అని బి.సి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం రాష్ట్రనేత డాక్టర్ సందే మాధవరావు పత్రికాగ తెలియజేస్తున్నారు.

## ఆర్టీసీ మేనేజ్మెంట్ ఇచ్చిన జీవోలకు కి వ్యతిరేకంగా...
# నేషనల్ మజ్దూర్ యూనిటీ ధర్నా

**నాయుడుపేట ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు వి ఎస్ మన్యం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమం వాకాడు డిపో నందు





నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజనల్ కమిటీ నాయకులు డిపో అధ్యక్షులు, కమిటీ నాయకులు మరియు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల ఉద్యోగ.భద్రతా సర్క్యులర్ 1/2019 సర్కులర్ ను అమలు చేయాలి అక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవల్స్ ఆపాలి,గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి.,మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి,ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలి. మరి కొన్ని డిమాండ్లతో ధర్నా చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి ఎస్ మన్యం, ఎస్.కె నౌషిత్ , సురేష్, ప్రభాకర్, పురుషోత్తం, భాస్కర్, ప్రశాంత్ మహిళా ఉద్యోగస్తులు జమీలమ్మ, సృజన, పరమేశ్వరి. మరియు ఆర్టీసీ ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారా పార్టీ ని ప్రజలలోకి తీసుకెళ్దాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్**

**దేవనకొండ ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం విస్తృతమైనటువంటి పోరాటాలు నిర్వహించినప్పుడే పార్టీ బలోపేతం కావడానికి అవకాశం ఉందినీ, ప్రజా పోరాటలలో పార్టీ సభ్యులు ముందుండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు.గురువారం నాడు సిపిఎం పార్టీ లో నూతనంగా పార్టీ సభ్యులుగా రిక్రూట్ అయిన నాలుగు గ్రామాలకు సంబంధించిన 24 మంది సభ్యులకు పార్టీ నిర్మాణం, పోరాటాల నేపథ్యము ,పని పద్ధతులు పై గౌస్ దేశాయ్ వివరించారు పార్టీ మండల కమిటీ సభ్యులు



అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌస్ దేశాయ్,వీరశేఖర్ లు మాట్లాడుతూ మండలంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా సాగునీరు కు అన్ని అవకాశాలున్న పాలకుల నిర్లక్ష్యం మూలంగా సాగు నీరు అందడం లేదని అదేవిధంగా రోడ్లు విద్యా వైద్యం వంటి మౌలిక సదుపాయాలు అదేవిధంగా ప్రభుత్వంలు విధిస్తున్నటువంటి భారాలకు వ్యతిరేకంగా సమరశీలమైన పోరాటాలకు కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు పాలకుల నిర్లక్ష్యం మూలంగా మండలానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి పాలకుల యొక్క ప్రజా వ్యతిరేక పాలన ఎండగట్టాలని వారు వివరించారు ప్రజా పోరాటాలే పార్టీకి పునాదని ఆ విధమైనటువంటి కార్య చరణ అందరూ అలవర్చుకోవాలని పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాన్నికి కనుగుణంగా ప్రజల మన్నలను చురగొనాలని మండలంలో తిరుగులేని శక్తిగా పార్టీని నిర్మించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాష, మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు బజారి, మహేంద్ర అదేవిధంగా ఆయా గ్రామాల నాయకులు శ్రీనివాసులు, సుధాకర్, రవీంద్ర, బలరాముడు, లతీఫ్, దొడ్డప్ప, లోకయ్య, బడే సాబ్, సూర్యచంద్ర, వీరప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన కేంద్రం మాకు వద్దు

**బిక్కవోలు ఏప్రిల్ 10సూర్య న్యూస్:** మండల పరిధిలో ని బలబద్రపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ బంగారామారావు అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామ సభకు స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశం బలబద్రపురం గ్రామానికి 250 మీటర్ల దూరంలో ప్రభుత్వం వారు తలపెట్టిన చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన పరిశ్రమపై పంచాయతీ అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ సభ నిర్వహించడం జరిగిందని అయితే చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన కేంద్రాలను ప్రభుత్వం ఆరు చోట్ల చెత్తను నివారించాలని సంకల్పంతో ఈ పరిశ్రమలను ప్రారంభించడం జరిగిందని అయితే అన్నిచోట్ల వేరు బలబద్రపురంలో పరిస్థితి వేరని బలబద్రపురంలో ఇప్పటికే కే పి ఆర్ సంస్థ ఆధ్వర్యంలో కెమికల్ పరిశ్రమలు, గ్రాసం ఇండస్ట్రీ పేరుతో మరో కెమికల్ పరిశ్రమ ఉండటం తద్వారా బలబద్రపురం గ్రామంలో ఎక్కువ శాతం క్యాన్సర్ బారిన పడటం అంతేకాకుండా భూగర్భ జలాలు అడుగంటి పోవడం జరుగుతున్న కారణంగా చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన కేంద్రం కాపవరం గ్రామ పరిధిలోకి వచ్చిన అది బలబద్రపురం గ్రామానికి అతి చెరువులో ఉండటంతో కాపవరం గ్రామం లో చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన



పరిశ్రమ వద్దని తీర్మానించగా పక్కనే ఉన్న బలవద్రపురం గ్రామంలో కూడా దీనిపై గ్రామసభ నిర్వహించాలని వచ్చిన ఫిర్యాదుల మేరకు గ్రామసభ నిర్వహించడం చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన పరిశ్రమ వద్దని తీర్మానం చేయడం చాలా సంతోషించతగ్గ విషయమని అధికారులు వచ్చినప్పుడు కూడా ఇదేవిధంగా చెప్పినందుకు అందరికీ ధన్యవాదాలని ఆయన అన్నారు. బలబద్రపురంలో క్యాన్సర్ బాధితులు ఎక్కువ ఉండడంతో చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రుల డాక్టర్లతో విషయాన్ని ప్రస్తావించగా వారు కూడా బలబద్రపురం గ్రామంలో క్యాన్సిల్ బాధితులు కేసులు యెక్కువ వస్తున్నాయి అని తెలియడంతో దీనిపై అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని అయితే గత ప్రభుత్వం నాయకులు మాత్రం బలబద్రపురం గ్రామంలో భూమి రేట్లు తగ్గిపోతున్నాయని బలభద్రపురంలో అబ్బాయిలకు పెళ్లిళ్లు కావని బలబద్రపురం అమ్మాయిల్ని బయట ఊళ్లో వారు పెళ్లి చేసుకోరంటూ అనేక దుష్ప్రచారాలు చేయడం జరుగుతుందని ఇది ప్రచారం మాత్రమేనని క్యాన్సర్ నుంచి బయటపడాలంటే ప్రతి ఒక్కరూ పరీక్షలు నిర్వహించి ప్రాథమిక దశలో ఉన్నట్టు నిర్ధారణ అయితే వెంటనే చికిత్స పొందితే క్యాన్సర్ నివారించవచ్చు అని మలిదశ నివారించడం కష్టమవుతుంది కనుక ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఇటువంటి పరిస్థితుల మధ్య ఇటువంటి పరిశ్రమలకు నేను నా ప్రభుత్వం ఎప్పుడు వ్యతిరేకంగానే పోరాడుతామని చెత్త నుండి విద్యుత్ ఉత్పాదన పరిశ్రమ గ్రామ పరిసర ప్రాంతాల్లో రాకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బలబద్రపురం లారీ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి మండల ఎంపీపీ తేతలి సుమ, రాష్ట్ర సర్పంచుల మాజీ అధ్యక్షులు పడాల రాము మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య



## ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి...
# కళ్యాణ మహోత్సవ తులసి పూజ

**ఆత్రేయపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అర్చక స్వాములు



గురువారం మహా తులసి పూజ, అమ్మవార్లకు కుంకమ పూజ, సాయంత్రం నిత్య ఉపాసన, బలిహరణ, నీరాజన మంత్రపుష్ప ములు సదస్యం (మహా దాశీర్వ చనం) జరిపించారు. అనంతరం సత్య శ్రావణి నృత్యానికేతన్, రాజమహేంద్రవరం వారిచే భరతనాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరిగిందని ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వామి వారి పూజా కార్యక్రమాలను తిలకించారు.

## ఆర్టీసీ యాజమాన్యం జీవోలకి కి వ్యతిరేకంగా
# నేషనల్ మజ్దూర్ యూనియన్ ధర్నా

**నాయుడుపేట ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** నేషనల్ మజ్దూర్ యూనియన్ సెంట్రల్ కమిటీ తీర్మానం మేరకు ధర్నా నిర్వహించమని చెప్పి ఉన్నారు కావున సూళ్లూరుపేట డిపో నందు




గేట్ ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ ధర్నా డిపో ప్రెసిడెంట్ దక్కిలి పోలయ్య ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమం ను ఉద్దేశించి పోలయ్య మాట్లాడుతూ ఉద్యోగుల ఉద్యోగ. భద్రతా సర్క్యులర్ 1/2019 సర్కులర్ ను అమలు చేయాలిఅక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవల్స్ ఆపాలి,గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి.,మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి,ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలి. మరి కొన్ని డిమాండ్లతో ధర్నా చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలోఈ ధర్నా కార్యక్రమం లో డిపో జాయింట్ సెక్రటరీ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, శంకరయ్య, వెంకటయ్య లతో పాటు గ్యారేజ్ సెక్రటరీ శశిధర్,మాధవ, సునీల్ కుమార్, రఫీ, హరీష్ మరియు ఆర్టీసీ ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిసి సూపర్వైజర్ సుహాసిని**

**చిన్న గొట్టిగల్ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** మండలం లో పంచాయతీ బో రెడ్డి గారి పల్లి అంగన్ వాడి కేంద్రంలో 7 పౌష్టికాహారం పక్వాడ పౌష్టికాహార కార్యక్రమం పై





అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిసి సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు పిల్లలు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని సమపాలనలో దొరికే ఆకుకూరలు కూర గాయలు పప్పు దినుసులు మాంసకృత్తులు పిండి పదార్థాలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అంతేకాకుండా పరిస రాలను పరిశుభ్రత ఎంతో ప్రాముఖ్యతమని తెలిపారు. అంతేకాకుండా శిశువు పుట్టిన వెంటనే శిశువుకు ముర్రి పాలను తాగించాలని ముర్రిపాలు తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టిక ఆహారం పౌష్టిక ఆహార ప్రదర్శన చేసి పౌష్టిక ఆహారం పై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు హైమావతి హేమలత మంగమ్మ మహేశ్వరి నరసమ్మ జయమ్మ ఉషారాణి శోభారాణి కిరణ్మయి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ



**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్10 సూర్య న్యూస్ :** తిరువూరు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మరియు తిరువూరు వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో వేసవికాలంప్రజల దాహార్తిని తీర్చటానికి దాతల సహకారంతో ప్రతిరోజు పట్టణంలోని ప్రధాన కూడలల్లో పాదచారులకు వాహనదారులకు దాహం తీర్చటానికి దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.వేసవికాలం వెళ్లే వరకు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ నిర్వహిస్తామని వాసవి క్లబ్ సభ్యులు తెలియజేశారు.

# కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం

**ఫైరింగ్ పోటీలకి ఎన్సిసి క్యాడేట్లు ఎంపిక**

**రాయదుర్గం ఏప్రిల్ 10 సూర్య న్యూస్** కే.టి.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు ఎన్. సి. సి.కాడేట్స్ అరవింద్, గౌతమీ, లీలావతి, అసియా భాను, ఇటీవల




బ్రాహ్మణపల్లి లో జరిగిన ఫైరింగ్ ( తుపాకీతో గురి చూసి కొట్టడం) పోటీలలో అర్హత సాధించారు.వీరు తదుపరి దశలో. కర్నూలు బెటాలియన్ లో శిక్షణ తీసుకొని, రెండవ దశ ఫైరింగ్ లో పాల్గొనడం జరుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, క్యాడేట్స్ మరియు యూనిట్ ను అభినందించారు.తదుపరి దశ ఫైరింగ్ లో పాల్గొని కళాశాలకు ఒక మంచి గుర్తింపు తీసుకురావాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో.ఎన్సిసి ఏఎన్ఓ కిరణ్ జక్కల, డా" కె. లక్ష్మీనారాయణ, గోవర్ధన్, ప్రశాంత్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణం - కృష్ణానదిపై....
# ఎత్తిపోతల పథకాలకు శాశ్వత పరిష్కారం

**కాసరబాద లో జరిగిన చర్చా వేదికలో వెల్లడించిన సాగు నీటి సంఘాల సారథులు, రైతు సంఘాలు నేతలు**

**విజయవాడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ఎన్.టి.ఆర్. జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కాసరబాద గ్రామములో డా" కె.యల్.రావు ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసిన నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల ఎత్తిపోతల పథకాల సమస్యలపై రైతు సంఘం నాయకులు రావూరి రమేష్ ఆధ్వర్యంలో చర్చావేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ కృష్ణా నదికి ఇరువైపులా ఉన్న పెద్దకూరపాడు, మంగళగిరి, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలలో ఉన్న సాగునీటి ఎత్తిపోతల పథకాల కు నీరులేక రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారం వైకుంఠపురం-దాములూరు బ్యారేజీ నిర్మాణము మాత్రమేనని ఉద్ఘాటించారు. దీనికి తోడు 17వేల ఎకరాలకు నీరు అందించనున్న వేదాద్రి-కంచెల ఎత్తిపోతల పథకంతో పాటు ఉస్తేపల్లి నుండి ఏటూరు వరకు కృష్ణానదిలో సప్లై ఛానల్ త్రవి నాలుగు నియోజకవర్గాల రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఈసమావేశములో మాట్లాడుతూ ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ఆధ్వర్యంలో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 1263 ఎత్తిపోతల పథకాల క్రింద 8.60 లక్షల ఎకరాలు ఆయకట్టు సాగులో ఉందని నందిగామ నియోజక వర్గం లో 22 ఎత్తి పోతల పథకాల క్రింద 43,160 ఎకరాలు, జగ్గయ్య పేట నియోజక వర్గంలో 11 ఎత్తి పోతల క్రింద 16,370 ఎకరాలు రైతులు సాగు చేస్తున్నారని కృష్ణానది నీటి లభ్యత తగ్గి ఎన్.టి.ఆర్. జిల్లాలో ఎత్తిపోతల పథకాలకు నీరు అందనందున వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణం త్వరితగతిన ప్రభుత్వం చేపట్టి ఈ నాలుగు నియోజకవర్గాల రైతాంగాన్ని కాపాడటం రాజధాని అమరావతికి త్రాగునీటి కొరకు వైకుంటపురం బ్యారేజీ నిర్మాణం చేపడితే ఈ ప్రాంతంలో హార్టికల్చర్ క్రాప్స్





తోపాటు రాజధాని అమరావతిలో ఉష్ణోగ్రత ఐదు డిగ్రీల సెంటీగ్రేడ్ తగ్గించవచ్చని తెలిపారు.అదేవిధంగా ముత్యాల నుండి విజయవాడ వరకు టూరిజం అభివృద్ధి చేయవచ్చని అన్నారు. ఈసమావేశములో నీటి సంఘాల అధ్యక్షులు అందరు వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకంనకు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన గౌ"ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి,వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకంనకు గల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి నిధుల సాధించటంలో సఫలీకృతమైన ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య కి ధన్యవాదాలు తెలియచేసినారు. ప్రకాశం బ్యారేజి ఎగువన, పులిచింతల ప్రాజెక్టు దిగువ ఉన్న నందిగామ నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాల క్రింద సాగులో ఉన్న సుమారు 50 వేల ఎకరాలను రక్షించడానికి తక్షణ చర్యల క్రింద పులిచింతల ప్రాజెక్టు నుండి నిత్యం 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని, నియోజకవర్గంలోని కొన్ని ఎత్తిపోతల పథకాలు పాక్షికంగా పనిచేస్తున్నాయని మరికొన్ని పూర్తిగా మరుగున పడ్డాయని వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయి ఆయికట్టుకు నీరు అందించాలని సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథులు ప్రభుత్వాన్ని కోరారు. చందర్లపాడు మండలం ఉస్తేపల్లి వద్ద నుండి ఏటూరు వరకు కృష్ణానదిలో సప్లయి చానల్ ఏర్పాటు చేయటం శాశ్వత పరిష్కారం క్రింద దాములూరు వైకుంఠం బ్రిడ్జి నిర్మాణం చేయటం వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు ఈసమావేశములో రైతు సంఘ నాయకులు రావూరి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి ఎత్తిపోతల పథకాలను నిర్మించి రైతు సంఘాలకు అప్పగిస్తూ ఉండటం శుభపరిణామం. అయితే దీనిని రాజకీయాలకు అతీతంగా రైతుల క్రమశిక్షణతో ఎత్తిపోతల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ రత్నరాజు, రిటైర్డ్ డి.ఈ. జగదీష్, రిటైర్డ్ ఎస్.ఈ అట్లూరి వెంకటేశ్వరరావు, చందర్లపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల సుధాకర్ జనసేన మండల అధ్యక్షుడు వద్దెల్లి సుధాకర్ ,కాసర బాధ డాక్టర్ కే ఎల్ రావు ఎత్తిపోతల పథకం అధ్యక్షులు వాసిరెడ్డి సాంబశివరావు వివిధ ఎత్తిపోతల పథకాల అధ్యక్షులు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. అనంతరం ఆయకట్టు రైతులకు సేవలు అందిస్తున్న ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు రిటైర్డ్ డి.ఈ. జగదీష్ ను ముఖ్య అధితుల సమక్షం లో ఆయకట్టు దారులు దుస్సాలువులతో ఘనంగా సత్కరించి పూలదండలు అందచేశారు.

## రజకుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం
# కృషి చేయాలి

**రజక అభ్యుదయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపీ రజక కార్పొరేషన్ డైరెక్టర్**

**వల్లూరు మధుసూదన రావు**

**విజయవాడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** పశ్చిమ నియోజకవర్గంలో రజక కులస్తులకు కళ్యాణ మండపం నిర్మించాలని ఏపీ రజక అభ్యుదయ సంఘం అధ్యక్షుడు వల్లూరు



మధుసూదన్ రావు కోరారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు, పశ్చిమ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు సురభి బాలు ఇతర నేతలు భవానిపురం ఎన్డీఏ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన రావు మాట్లాడుతూ పశ్చిమంలో సుమారుగా 20వేల మంది రజకులు కులవృత్తి చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నార న్నారు. రజకులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదగటానికి చేయూత నివ్వా లన్నారు. రజకుల అభివృద్ధికి కోసం ప్రత్యేకంగా 500 గజాల్లో కళ్యాణ మండపం ఏర్పాటు కు సహకరించి రజకుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రజకుల సమస్యలను ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తామని ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో 40వ డివిజన్ టీడీపీ డివిజన్ అధ్యక్షులు పీ వీ చిన సుబ్బయ్య, రజక సంఘం నేతలు దుర్గారావు, కే శ్యామ్, ఆర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 13 ఎంపిక -ఏ.పి.యం



**చౌడేపల్లి ఏప్రిల్ 10సూర్య న్యూస్:** చిత్తూరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సీడాప్ సంయుక్త ఆద్వర్యంలో చౌడేపల్లి మండలం లోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో గురువారం స్థానిక వెలుగు కార్యాలయం లో జాబ్ మేళా రిజిస్ట్రేషన్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. పదవతరగతి పాస్అయ్యి,డిగ్రీ పూర్తిచేసినవారు, ఐ.టి.ఐ, డిప్లోమా చదివినవారు, 18 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీ, యువకులు 53 మంది హాజరైనారని అందులో 13 మంది వివిద కంపెనీలకు ఎంపికయ్యారనివెలుగు ఏ.పి.యం. సుబ్రమణ్యం తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాలు రాకమునుపే
# ఇంటర్లో చేరవచ్చు - ప్రిన్సిపల్ రమాదేవి



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** కొద్ది రోజుల క్రితం పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఎదురు చూడకుండా ఆలూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చునని ఆలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. కాలేజీలో బుధవారం రోజున ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే సెకండ్ ఇయర్ క్లాసులు మొదలయ్యాయని అన్నారు. పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు కూడా ఫలితాల కోసం ఎదురు చూడకుండా నేరుగా ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి తమకు నచ్చిన గ్రూపులో అనగా ( జనరల్ గ్రూప్స్ - ఎంపీసీ, బైపిసి, సి ఈసి, హెచ్ఈసి, ) మరియు ( ఒకేషనల్ గ్రూప్స్ - ఈటి,ఈఈటి, ఏ %ఉ%టి, ఓఏ - వంటి గ్రూపులలో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ కొత్తగా అడ్మిషన్ తీసుకున్న వారికి కూడా అతి తొందరలో క్లాసులు ప్రారంభిస్తామనీ తెలిపారు.

## కర్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో
# పలు సేవా కార్యక్రమాలు

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట లోని స్వచ్ఛంద సేవ సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారం,



నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేసారు. కర్లపాటి లక్ష్మీ స్రవంతి సమీర్ కుమార్ ల ద్రవ్య సహకారంతో అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న లక్ష్మీ త్రివేణి కి 5000 రూపాయలు,పవిత్ర కు 3000 రూపాయలను విద్య అవసరాల దృష్ట్యా అందజేసినట్లుగా కర్లపాటి తెలిపారు పౌష్టికాహారాన్ని ఐదుగురు బాలలకు, ఐదుగురు వయోవృద్ధులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరావు ట్రస్ట్ సిబ్బంది, శ్రేయస్సు ప్రతినిధి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పిల్లలకు ప్రేమగా తల్లిదండ్రులు తోడు ఉండాలి

**ఎంపీడీవో వెంకట రామన్**

**ఆత్రేయపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** దివ్యాంగుల పిల్లల విషయంలో వారి పట్ల ప్రేమ కలిగి ఓర్పుతో వారికి నేర్పిస్తే ఉన్నత స్థాయికి చేరుతారని మండల ఎంపీడీవో వెంకట రామన్ పేర్కొన్నారు. గురు వారం, పారా సంస్థ వారి ఆధ్వర్యంలో, లొల్ల (ఆత్రేయపురం)భవిత కేంద్రము నందు కేర్ గివెర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను విభిన్న ప్రతిభావంతుల కోఆర్డినేటర్ బడుగు మహిమ రావు ఏర్పాటు చేశారు. పిల్లల తల్లితండ్రులకు వారి యొక్క పిల్లలను ఏ విధముగా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా ఎలా తయారు చేయాలి, రోజువారి కాలకృత్యాలు వారంతట వారే చేసుకునేలా పిల్లలను ప్రోత్సహించాలి అనే విషయమై ఆయన వివరించారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతుల హక్కుల ఆక్టివిస్ట్ బడుగు సుబ్బాయమ్మ రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యి విభిన్న ప్రతిభావంతులకు ఉన్నటువంటి హక్కులు సంక్షేమ



పథకాల కొరకు అవగాహన కల్పించారు. అలాగే ఎంపీడీవో పి. వెంకట రామణ్ , పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల పిల్లల విషయంలో సమస్యలను పరిశీలించి పై స్థాయి అధికారులకు ఈ సమస్యలను తెలియపరచడానికి తన వంతు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం పారా సంస్థ డైరెక్టర్ థామస్ పల్లి తనం మాట్లాడుతూ సహానుభూతి అనేది మానవుని బలహీనత కాదు బలం అని తెలిపారు. మనుషులకు ఒకరికొకరు సహాయం చేసుకున్నప్పుడు మాత్రమే ఈ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం అధికారుల చేతుల మీదుగా పిల్లలకు కావలసి టి ఎల్ ఎం కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి, పచ్చా సాహెబ్ ఐఈఆర్ పి అరుణ, జానకి, ఆత్రేయపురం బ్లాక్ కోఆర్డినేటర్ ప్రభాకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అర్హతవున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం ఏప్రిల్ 10 సూర్య న్యూస్** అర్జీదారుడి అర్హతమైన సమస్యలను పరిష్కారం చేస్తామని ప్రభుత్వ విప్,రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి అనేక మంది తరలివచ్చి తమ సమస్యలపై నేరుగా ఎమ్మెల్యే కాలవకు ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.జగన్ ప్రభుత్వం లో జరిగిన అనేక అవినీతి, అక్రమాలు, మోసాలపై సమగ్ర దర్యాప్తు జరిపించి భాద్యులపై చట్ట ప్రకారం కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేదలు, బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతో కష్టపడి పని చేస్తోదన్నారు. ప్రజా సమస్యలపై మరింత బాధ్యతా యుతంగా శ్రమిస్తోందన్నారు. ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో ఫిర్యాదుల దినోత్సవం నిర్వహిస్తుండగా... ప్రజాప్రతినిధులు కూడా వారానికి ఒకసారి ప్రత్యేకంగా పిర్యాదుదారుల నుండి నేరుగా ఆర్జీలు స్వీకరించే కార్యక్రమం రూపొందించారన్నారు. ప్రభుత్వం తమ సమస్యలపై వెనువెంటనే స్పందిస్తుందన్న విశ్వాసంతో ప్రజలు విరివిగా ఆర్జీలు సమర్పిస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం పై పెట్టుకొన్న ఆశలకు అనుగుణంగా పని చేస్తామన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖాధికారుల దృషికి తీసుకెళతామని చెప్పారు. అందులో అర్హత కలిగిన దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తన సంతకంతో వచ్చిన ఆర్జీలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అర్హత కాలిగిన వాటిని వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఒకవేళ ఇతరత్రా ఇబ్బంది ఉన్నట్లైతే ఎందువల్ల ఆలస్యం అవుతుందో సంబంధిత ఆర్జీ దారుడికి తప్పక వివరించాలన్నారు. రెవిన్యూ అంశాలకు సంబందించిన ఆర్జీలు ఎక్కువ స్థాయిలో ఉండగా ఇంటిపట్టలు, పక్కా ఇళ్లు, పెన్షన్లు తదితర వాటికి ఎక్కువ మంది ఆర్జీలు ఇచ్చుకొంటున్నారన్నారు. 2029 నాటికి అర్హులైన ప్రతి పేదోడికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని వివరించారు. పట్టణ పరిధిలో 2.5సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల స్థలంలో సౌకర్యంతంగా ఇంటి నిర్మాణాలు చేపడతామన్నారు. ఖాళీస్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత కింద, స్థలం లేనివారికి స్థలంతో పాటి పక్కా ఇంటి నిర్మాణాన్ని రెండో ప్రాధ్యాన్యత కింద చేపడతామన్నారు. పేదలకు న్యాయం చెయటానికి ప్రభుత్వం అనునిత్యం పని చేస్తుందని భరోసా ఇచ్చారు

## సామూహిక వివాహాలకు...
# తాళి బొట్లు కాలిమెట్లు సహాయం

**కౌతాళం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మదిరి పోదులకుంట గ్రామంలో జరుగుతున్న వివాహాలకు 25 జంటలకు తాళ్ళిబోట్లు, కాళ్ళు మేట్లు విరాళంగా



ఇచ్చిన టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి మరియు పాలకుర్తి శ్రీనివాసరెడ్డి. మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలో మదిరే పొదలకుంట గ్రామంలో సామూహిక వివాహాలకు సహాయం చేయడం మాకు చాలా సంతోషం అని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు వారు కౌతాళం మండలం మదిరి పోదులకుంట గ్రామంలో ఉటకనూరు బసవేశ్వర స్వామి మఠం లో పీఠాధిపతి పంపారెడ్డి తాత అధ్వర్యంలో జరుగుతున్న వివాహాలకు ఇరవై ఐదు జంటలకు తాళ్ళిబోట్లు, కాళ్ళు మేట్లు ఉచితంగా అందజేశారు.ప్రతి సంవత్సరం ఇక్కడ జరుగుతున్న వివాహాలకు పాలకుర్తి తిక్కారెడ్డి గారు ఎన్ని పెళ్ళిలు జరిగితే అన్ని జంటలకు అందరికీ తాళ్ళి బోట్లు, కాళ్ళు మేట్లు ఉచితంగా ఇస్తూన్నారు. కావున వారి కుటుంబ సభ్యులను ఆ భగవంతుని కృప వారికి ఉండాలని మఠం పీఠాధిపతి పంపారెడ్డి తాత అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### భవిష్యత్తులో ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్
# చాలా కీలకం కానున్నాయి

**విజయవాడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రస్తుత కాలంలోని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటంతో పాటు వినియోగించి ప్రయోగాలు చేయటంలోనూ ముందు



వుంటున్నారు. రాబోయే కాలంలో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవం రాబోతుంది. ఆర్టిషియల్ ఇంటెలి జెన్స్ తోపాటు క్వాంటమ్ కంప్యూటింగ్ పై కూడా విద్యార్థులు దృష్టి పెట్టాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సూచించారు. గురునానక్ రోడ్డులోని డాన్ బాస్కో సీబీఎస్ఈ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఏఐ డ్రోన్ రోబో ఫెస్ట్ ను మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కలిసి ప్రారంభించారు..వీరికి స్కూల్ విద్యార్థులు, యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వాటి విశేషాలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఈ ఫెస్ట్ లో దాదాపు 60 ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏఐ టూల్స్ వాడుకుని చక్కగా రకరకాల రోబోట్స్ తో పాటు డ్రోన్స్ ఉపయోగించి ప్రాజెక్టులు చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్ పై అవగాహన కల్పించేలా చూడాలని ఉపాధ్యాయలకు సూచించారు. నిత్య జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అవసరం బాగా పెరిగిందన్నారు. డ్రోన్స్ వ్యవసాయ రంగంలో, డిఫెన్స్ రంగంలో కూడా వినియోగిస్తున్నారన్నారు. డ్రోన్స్, ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించని రంగం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటువంటి మార్పునే కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇలాంటి ప్రాజెక్టులు చేసే విద్యార్థులకు, ప్రొత్సహించే పాఠశాలకు సహకారం, ప్రోత్సాహకం వుంటుందన్నారు.

### ఘనంగా 10వ వార్షికోత్సవ...
# కలబుర్గి శరణబసవేశ్వర స్వామి పురాణ ప్రవచనం

**హొళగుంద ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ శరణ బసవేశ్వర పురాణ ప్రవచనం గురువారం సాయంత్రం పురాణ



ప్రవచనానికి విచ్చేసిన స్వామివార్లు జ్యోతి ప్రజ్వలన వలన గావించగా సిద్ధ రామయ్య స్వామి కుమారులు విశ్వనాథ స్వామి పురాణ ప్రవచనం కర్తగా పురాణాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, శివన్న గౌడ్, రాజా సిద్ధార్థ గౌడ్, తదితరులు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.ఈ పురాణ ప్రవచనం ఈనెల 30వ తేదీ వరకు జరుగుతుందని 17వ తేదీన అడ్డ పల్లకి మహోత్సవం 18వ తేదీన ఇష్ట లింగ మహా పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రారంభ పురాణ ప్రవచనానికి కర్ణాటక శ్రీధర గడ్డ కొట్టూరు మహా స్వాములు, విశ్వనాథ స్వామి, నాగేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు. పురాణ ప్రవచన కార్యక్రమానికి గ్రామం నుండే కాక ఇతర గ్రామాల నుండి సైతం మహిళలు చిన్నారులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పురాణ ప్రవచనాన్ని వీక్షించారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు

### హామీలు అమలు చేయమంటే రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారు
### కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు
### జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం

**నెల్లూరు ఏప్రిల్10 సూర్య న్యూస్.** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు ఇచ్చిన హామిలు అమలు చేయమని బహిరంగంగా ప్రశ్నిస్తే వారిపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లాలోని పలు నియోజకవర్గాల కన్వీనర్లు, ఆత్మకూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కన్వీనర్లతో కలసి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10, 15 రోజుల నుంచి నెల్లూరు జిల్లాలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన హామిలపై ఆయన ప్రశ్నిస్తుండడంతో ఇలా ఆయనపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారన్నారు.తొలుత ఒక ఆరోపణ చేయడం, దానిని మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేసులు నమోదు చేయించడం వంటి పనులు చేస్తున్నారని అన్నారు. పోసాని మీద కూడా ఇలాగే చేశారని, వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారన్నారు. ప్రస్తుతం అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో ఇదొక భాగమని భావిస్తున్నామని, సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒక సభలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పనులు చేయవద్దని చెప్పారని, వైఎస్సార్సీపీకి 40 శాతం ప్రజలు ఓట్లు వేశారని, వారందరికి ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ది పొందకూడదా అని ప్రశ్నించారు.జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రతి రోజు ప్రశ్నిస్తున్నారు కాబట్టి, ప్రభుత్వ లోపాలను బయటపెడుతున్నారు కాబట్టి ఆయనను ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ నష్టాలు తగ్గించాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టారని, నెల్లూరుజిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పెటితే 10 నెలల వ్యవధిలో జరిగిన దోపిడి మీకే తెలుస్తుందన్నారు. ఇసుక, మైనింగ్, మట్టి ఇలా అన్ని చోట్ల జరుగుతున్న అవినీతి బయటపడుతుందన్నారు. 40 సంవత్సరాల టీడీపీ పార్టీ చరిత్రలో 20సంవత్సరాలు వారు అధికారంలో ఉంటే మిగిలిన 20 సంవత్సరాల్లో కాంగ్రెస్, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాయని, అధికారం ఎప్పుడు శాశ్వతంగా ఉండదని గుర్తుంచుకోవాలని అన్నారు. 10 నెలల కూటమి ప్రభుత్వ పాలన చూస్తే వైఎస్సార్సీపీ



పార్టీ ఉండకూడదనే విధంగా సాగుతుందని చెప్పారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్ష పార్టీలో ఎవరైతే బలమైన గొంతు వినిపిస్తున్నారో , కూటమి ప్రభుత్వ పాలన ఎండ కడుతున్నారో వారిని భయపెట్టడానికి అక్రమ కేసులు పెట్టి పోలీస్ డిపార్ట్మెంట్ ని, మరియు అధికారులని ఎన్ని రకాలుగా వాడుకుంటుందో దానికి కాకాని గోవర్ధన్ రెడ్డి ని వేధిస్తున్న తీరు ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు.వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి ని ఏ విధంగా వేధించారో ఇప్పుడు నెల్లూరు జిల్లాలో బలమైన వ్యక్తిగా ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్న కాకాని గోవర్ధన్ రెడ్డి పైనే కాకుండా వారి కుటుంబ సభ్యుల పైన కూడా కేసులు పెట్టి వేధించడం ఏదైతే జరుగుతుందో దానిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతి ఒక్కరం ఖండిస్తున్నాము అని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడని ఇటువంటి కక్షపూరిత రాజకీయాన్ని కూటమి ప్రభుత్వ శాసనసభ్యులు మరి నాయకులు నేర్పిస్తున్నారు అని మండిపడ్డారు.దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుమారుడు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ఒక కొత్త వరవడి ని తీసుకురావడంతో వారి పార్టీ నాయకులు కూడా అదే అనుసరిస్తున్నారు.అని చెప్పారు. ఈ విధంగా భయపెట్టడం వలన వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భయపడతారు అనుకుంటే అది మీ భ్రమ మాత్రమే. మేము అన్నిటికి సిద్ధపడే ఉన్నాం, మీ బెదిరింపులకు భయపడి వెనకడికి వేసే నాయకులు కార్యకర్తలు మా పార్టీలో లేరు.ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో అనేక మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అవి అమలు చేయలేని పరిస్థితిలో ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఇటువంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో వారి శాసనసభ్యులు ఎన్ని రకాలుగా దోచుకు తింటున్నారో అందరూ చూస్తున్నారు. అనేక నియోజకవర్గాల్లో అక్రమ మైనింగ్, సముద్రపు ఇసుక, గ్రావెల్, రేషన్ బియ్యం లాంటివే కాకుండా మా కావలి నియోజకవర్గంలో బెట్టింగులు, క్యాసినో టైపు గేమ్స్ పెట్టి ఏ విధంగా ఆడిస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాం అని చెప్పారు.వీటన్నిటిని పక్కదారి పట్టించడంలో భాగంగా ఈరోజు కాకాని గోవర్ధన్ రెడ్డి మీద కానీ భవిష్యత్తులో మా మీద కానీ అక్రమ కేసులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. వీటికి భయపడే ప్రసక్తే లేదు అని తెలిపారు.వీటిని ప్రజలందరూ క్షుణ్ణంగా గమనిస్తున్నారు చంద్రబాబు అబద్ధపు హామీలు నమ్మి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి కి అన్యాయం చేశామనే విధంగా గ్రామాలలో మహిళలు పశ్చాత్తాప పడుతున్నారు అని చెప్పారు.ప్రజలందరూ మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయి ఎదురు చూస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లో వచ్చినా, 2028 లో వచ్చినా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి జగనన్నకు న్యాయం చేయాలని చూస్తున్నారు. కాబట్టి ఈరోజు మీరు చేసే ఈ కార్యక్రమాలు మళ్లీ మీకే ఎదురవుతాయని గుర్తుంచుకోండి అని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీకి తొత్తులుగా వ్యవహరించే అధికారులు ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని గుర్తుంచుకోమని చెప్తున్నాను. ఈరోజు తెలుగుదేశం నాయకులు ఒత్తిడితో మీరు చేసే పనులు మీకు శాపాలుగా మారకుండా చూసుకోమని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వం ప్రజలు వారికి ఇచ్చిన అవకాశాన్ని వినియోగం చేసుకొని ప్రజలకు మంచి చేసి మంచి పేరు తెచ్చుకోవాలి కానీ ఇటువంటి కక్షపూరిత రాజకీయాలు చేస్తే అవి తిరిగి మీ మెడకు కూడా చుట్టుకుంటాయని మర్చిపోవదని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య , జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి , అశ్రిత్ రెడ్డి, మండల కన్వీనర్లు పిచ్చిరెడ్డి, శంకర్ రెడ్డి, అల్లా రెడ్డి ఆనంద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదిశేషయ్య , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరులు అయినా...
# కలం వీరులకు నివాళులు

### ప్రభుత్వాలు జర్నలిస్టులకు న్యాయం చెయ్యాలి

**నెల్లూరు ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేసి విధి నిర్వహణలో వీరులు లాగా తమ ప్రాణాలను అర్పించిన



కలం వీరులకు గురువారం నెల్లూరు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన స్ప్రెడ్ న్యూస్ ఎడిటర్ పి జె రమేష్ రెడ్డి, ఏపీఈ జె యు జిల్లా వైస్ ప్రెసిడెంట్ సదా మీకోసం కావలి రిపోర్టర్ ఆవుల వెంకటేశ్వర్లు నెల్లూరు ప్రెస్ క్లబ్ నందు సంతాప సభ నిర్వహించరు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ స్ప్రెడ న్యూ ఎడిటర్ గా రమేష్ ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు అలాగే కావలిలో జర్నలిస్టుగా విధిని నిర్వహిస్తూ వస్తున్న ఆవుల వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా మృతి చెందడం బాధాకరమని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాలు శాఖ డిడి సుదారావు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు అలాగే ఏపీ ఈజేయూ జిల్లా ప్రెసిడెంట్ శివతాండవం ఎడిటర్ శివ మాట్లాడుతూ మా యూనియన్ రాష్ట్ర నాయకులుగా సేవలందించి మాతోనే ఉండి ననుండిడి దూరమవడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల ఎడిటర్లు రిపోర్టర్లు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.

## ఘనంగా జిల్లా అధ్యక్షులు శేఖర్ జన్మదిన వేడుకలు



**హిందూపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** కాషాయ దళ బిజెపి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ స్వామి జన్మదిన సందర్భంగా స్థానిక పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు బిజెపి నాయకులు నిర్వహించారు . బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు నాగేష్ అధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# యానాదులకు ఆదార్‌కార్డు ఇవ్వకపోవడం అన్యాయం

### దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

**కావలి ఏప్రిల్10 సూర్య న్యూస్ :** యానాదులకు ఆదార్‌కార్డు ఇవ్వకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. గురువారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కావలి తహశీల్దార్ శ్రావణ్‌కుమార్‌ను కలిసి ఆదార్ కార్డుల సమస్యపై వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్



మల్లి మాట్లాడుతూ కావలి డివిజన్‌లో దాదాపు 500 మందికిపైగా యానాదు లకు ఆదార్‌కార్డు లేక సంక్షేమ పథకాలు లేక ప్రభుత్వం నుండి వచ్చే బియ్యం, పెన్షన్‌లు చాలా వరకు యానాదులకు రావడం లేదని తెలిపారు. గ్రామానికి 10మందికి చొప్పున ఆదార్ లేకుండా పోయిందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకొని రాగా తక్షణమే యానాదుల ఇళ్ళకు తిరిగి సూచించిన పేర్లతో నమోదు చేసి తక్షణమే యానాదులకు ఆదార్‌కార్డులు ఇస్తామని తెలిపారు. శుక్రవారం నుండి ఆదార్‌కార్డులు లేని వారిని తీసుకొని వస్తే ప్రత్యేక డ్రైవ్ కింద అందరికి ఆదార్‌కార్డులు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని సంక్షేమ పథకాలు వచ్చేందుకు కృషిచేస్తామని తెలిపారు. యానాదులతో పాటు జెడ్డా వాసు, జరుగుమల్లి విజయరత్నం, జె శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రాములమ్మ గుడి ఎనిమిదవ వార్షికోత్సవం






**యాడికి ఏప్రిల్ 10 సూర్య న్యూస్** మండలంలోని చందన రోడ్డులో గల రాములమ్మ గుడి ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయాన్నే అమ్మవారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా రాములమ్మ గుడిని ప్రత్యేక విద్యుత్ దీపాలతో, రంగురంగుల పూల వల్లులతో అలంకరించడం జరిగింది. పూజల అనంతరం ఏర్పాటుచేసిన భజన కార్యక్రమంలో ఆలపించిన గీతాలు పలువురు భక్తులను ఆకట్టుకున్నాయి. భజనల అనంతరం విచ్చేసిన భక్తులందరికీ భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రావణ వాహనంపై శ్రీ గంగా, పార్వతీ(దుర్గా)సమేత మల్లేశ్వరులు

**విజయవాడ ఏప్రిల్ 10 సూర్య న్యూస్ :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై 08.04.2025 నుండి తేది. 13.04.2025 వరకు జరుగుతున్న శ్రీగంగా, పార్వతీ(దుర్గా)సమేత మల్లేశ్వరుల చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా మూడవ రోజైన గురువారం ఉదయం 8 గంటల నుండి పండితులు మూల మంత్రహవనములు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఔపాసన, బలిహరణ,హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తి పూర్వకంగా జరిగాయి.చైత్ర మాస కల్యాణ బ్రహ్మోత్సవ వాహన సేవల్లో భాగంగా...సాయంత్రం 5 గంటల నుండి – మల్లేశ్వర మహామండపం నుండి శ్రీ గంగా, పార్వతీ(దుర్గా) సమేత మల్లేశ్వరుల రావణ వాహనసేవ ప్రారంభించారు రావణుడు లంకకు అధిపతి. పౌలస్త్య బ్రహ్మ వారసుడు, పరమశివుని మహా భక్తుడు.రావణుడు శివుని అంశతో జన్మించాడని,అనునిత్యం శివుడికి పూజాభిషేకాలు నిర్వహించిన తరువాతనే ఆయన ఏదైనా ఆహారంగా తీసుకునేరీతిలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఆయన ఆరాధన కొనసాగేదని పురాణోక్తి అలాంటి రావణుడు కైలాసంలోని పరమ శివుడిని లంకా నగరానికి తీసుకురావాలని నిర్ణయించుకుని, శివుడు లంకా నగరంలో కొలువై వుంటే తనకి ఎదురే ఉండదని భావించి, ఆ స్వామి సాక్షాత్కారం కోసం కఠోర తపస్సు చేసి, కైలాస దిశగా ప్రయాణం చేసి, శివ తాండవ స్త్రోత్రం తో శివుని మెప్పించి, శివ





కుటుంబముకు తానే వాహనమై తరించిన పరమ భక్తుడు ఇటువంటి ప్రఖ్యాతిగాంచిన రావణ వాహనంపై అమ్మవార్లు, స్వామి కొలువై ఉండగా.. సంప్రదాయ కళలైన తప్పెట్లు, కోలాట నృత్యములు, తాళం భజన కళాకారుల ప్రదర్శలు ముందు సాగుతుండగా, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ వాహన సేవ శ్రేణి కనకదుర్గా నగర్, రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, సామారంగం చౌక్, మెయిన్ బజార్ మీదుగా సాగుతుంది.ఆది దంపతులు వేంచేసిన రావణ వాహనం ముందు రహదారులను వివిధ ప్రాంతాల్లో మహిళలు పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు, కొబ్బరికాయలు సమర్పించి, జయ జయద్వానాలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, సహాయ కార్యనిర్వహణాధికారి పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### అఖిలపక్ష రౌండ్ టేబుల్...
# ఆహ్వానం పత్రికలు విడుదల

**హిందూపురం ఏప్రిల్ 10సూర్య న్యూస్:** ఈ నెల 13 వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుబోవు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని



ఆహ్వానం పత్రికలు విడుదల చేయడం జరిగింది ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో 13 వ తేదీ ఆదివారం నా అంబేద్కర్ భవన్ నందు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరుపబడును. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు బి నారాయణ కేవీ రమణ నూర్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులు గంటల నారాయణరెడ్డి హాజరవుతున్నారు అంశం సాగునీటి ప్రాజెక్టులు విభజన హామీలు వీటిపై చర్చించి భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకై ప్రభుత్వాలపై ఉద్యమించడానికి ఈ సమావేశం నియోజకవర్గంగా నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు నింకం పల్లిరోడ్డు ప్రక్కన వెలసిన ఎల్లమ్మ దేవి దేవాలయం వద్ద విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి కే బి శంకరయ్య జిల్లా ఉపాధ్యక్షులు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక మరియు కె ఆర్ హనుమంత రాయప్ప, యల్లప్ప, కే ఎన్ హనుమంతప్ప, కేఏ మునిరాజు, రుద్రప్ప,నంజుండప్ప, అంజప్ప,శ్రీనివాసులు, హనుమయ్య,హరి, శ్రీనివాసులు, విశ్వనాథ్,తదితరులు పాల్గొన్నారు.

### పాడి రైతులు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా
## పశువు మందులు రైతు సేవా కేంద్రాల్లో
# అందుబాటులో ఉండాలి

**త్వరలో కొత్తగా వెటర్నరీ డిస్పెన్సరీల ఏర్పాటు**


**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 10సూర్య న్యూస్:** పాడి రైతులు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా పశువులకు మందులు రైతు సేవా కేంద్రాల్లో పశు సంవర్ధక



శాఖ సహాయకుల వద్ద అందు బాటులో ఉంచాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ అధికారులతో ఆయన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సవ్యంగా మందులు ఇవ్వడానికి ఆర్ ఎస్ కె లలో అందుబాటులో ఉండటం లేదని తన దృష్టికి వచ్చిందని, మందులు లభ్యమయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. విత్తనాలు సరఫరా, దాణా ,వ్యాక్సిన్ను ,తదితర అంశాలపై ఆయన సమీక్షిస్తూ పాడి రైతులకు సహకారిగా ఉండేలాగా అధికారులు కృషి చేయాలని అన్నారు కొత్తగా వెటర్నరీ డిస్పెన్సరీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తోకాడ, నరేంద్రపురం గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. సేలేజి, టి.ఎం.ఆర్. సరఫరాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. ఫోడర్ డెవలప్మెంట్ మీద రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు, ఏడీలు లు, బి ఎ ఎస్ లు పాల్గొన్నారు.

### రావులపాలెం జిల్లా మాల మహానాడు
# జేఏసీ సమావేశం

**రావులపాలెం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎస్. సి వర్గీకరణకు అనుకూలంగా వేసిన వన్ మ్యాన్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా సిఫారసులను



మంత్రి మండలి, అసెంబ్లీ ఆమోదం తెలపడాన్ని వ్యతిరేకిస్తూ మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో గురువారం అంబెడ్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు జాయింట్ యాక్షన్ కమిటీ రావుల పాలెం లో సమావేశామయ్యారు. రావులపాలెం ఆదిలక్ష్మి పుంత కొత్త కాలనీ రోడ్ లో ఒక గెస్ట్ హౌస్ లో కప్పల శ్రీధర్ అధ్యక్షత న జె ఏ సి నాయకులు డి బి లోక్, ఇసుకపట్ల రఘుబాబు, గొల్లపల్లి డేవిడ్ రాజు, జంగ బాబురావు నెల్లి లక్ష్మీపతి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, రాజ్యాధికారం దిశగా కొనసాగుతున్న ఎస్సీ లను అనగాదొక్కాలనే ఉద్దేశం తో మంద కృష్ణా చంద్రబాబు, నరేంద్ర మోడీ కాళ్ళు పట్టుకుని వర్గీకరణ కు అనుకూలంగా మలచుకుని, పార్లమెంట్ ద్వారా అవ్వవలసిన బిల్లు ను కోర్ట్ తీర్పు ద్వారా విడదీసారని,తీర్పు వచ్చిన మరునాడే ఇటు బాబు, అటు రేవంత్ రెడ్డి లు అమలు చేసేస్తామని శాస్త్రీయతాను వదిలి నిస్సిగ్గుగా ఎలా మాట్లాడగలుగుతున్నారంటే సమన్యాయం, సమన్యాయం అంటు 2011 లో ఉమ్మడి రాష్ట్రము లో తీసిన జనాభా లెక్కలతో అప్పుడు కులాల వారీగా లెక్కలు తీయ్యలేదు, కుల గణన ఆధారంగా 14 ఏళ్ళ తరువాత 10 ఏళ్ళ క్రితం ఏర్పడ్డ రాష్ట్రం లో ఆ లెక్కల ప్రకారం ఎవడు ఎలా పోతే నాకేంటి అనే ధోరణిలో తాంబూలాలు ఇచ్చాము తన్నుకు చావండి అని చెప్పడమేనా అంటు ప్రశ్నించారు. 3లక్షల 16 వేల కోట్ల బడ్జెట్ లో 20 వేల కోట్లు %ంష% లకు కేటాయించావు అది సమన్యాయమా అని,అందులో 50 వేల కోట్లు సబ్ ప్లాన్ నిధులు రావాలి కదా మరి అవి ఇవ్వకుండా సమన్యాయం ఎలా చేస్తావు బాబు అంటు ఏద్దేవా చేసారు. గత ఏడాదిలో ఎస్సీ లకు కేటాయించిన 18 వేల కోట్లు ఏమి చేసావు బాబు అని ప్రశ్నించారు. వాటిని జనాభా ప్రాతిపదికన ప్రతి కుటుంబానికి పంచకుండా ఇలా మాట్లాడడం మీకే చెల్లింది వారికి వంత పాడడం, మాల ఎమ్మెల్యే లు మంత్రులకే చెల్లింది కొంచెం అయినా సిగ్గు ఉండాలయ్యా చంద్రబాబు అంటుఏద్దేవా చేసారు. మాదిగ సోదరులారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగ లను కారంచేడు లో చెంచు రామయ్య అనే భూస్వామి ఆధ్వర్యంలో మాదిగ లను నరికేస్తే ఆనాడు ముందు ఉండి నడిపింది మాలలే అని, అలాగే మాదిగ లకు ఎక్కడ అన్యాయం జరిగిన ఉద్యమించింది మాలలే అని, దేశం మొత్తం లో ఎస్సీ ఎస్టీ చట్టం తెచ్చింది మాలల పోరాటం పలితమే అని గ్రహించండి, మంద కృష్ణా పబ్బం గడుపుకోవాలని చూడడం తప్పా, ఇది ఆచరణలో సాధ్యం కాదు అనేది తెలుసుకోండి అని హితువు పలికారు. ఈ కార్యక్రమం లో కొనాల రాజు, గాడి క్రిష్టాఫర్, కుసుమే ప్రవీణ్ కుష్మి రాంబాబు, ఎడ్ల రాయుడు, వీర్రాజు దావీదు ఉండ్రు నాగరాజు నాలుగు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి గ్రామంలో దొంగలు బీభత్సం

**నాలుగు కాసుల బంగారం నగదు చోరీ చేసిన దొంగలు**

**కోనసీమ/ ఆత్రేయపురం ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** చోరీ కేసు పై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, వాడపల్లి గ్రామానికి చెందిన కుప్పల సత్తిపండు దంపతులు పూల వ్యాపారం చేస్తూ ఉంటాడు. ది 8 తారీకు మంగళ వారం కుటుంబ సమేతంగా వాడపల్లి కళ్యాణం చూడ్డానికి రాత్రి 10 గంటల సమయం లో టెంపుల్ కి వెళ్లారు. తిరిగి కళ్యాణం తర్వాత ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు తీసి ఉండడంతో. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న సుమారు నాలుగు కాసులు బంగారం ఎవరో గుర్తు తెలియని దొంగలు చోరీ చేయడంతో. ఆత్రేయపురం స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్సై రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలి

**విద్యాలయం పరిసరాలను, తరగతి గదుల్లో పరిశుభ్రతను పాటించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు. గురువారం సి.బెలగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులతో సంభాషించారు.. స్నాక్స్ ఏమిచ్చారు , భోజనం రుచిగా ఉంటోందా, మీలో ఎంతమంది ఉన్నత చదువులు







చదువుకొని జీవితంలో స్థిరపడాలనుకుంటున్నారు, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు....బాగా చదువుకోవాలని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.. తరగతి గదుల్లో పుస్తకాలు అస్తవ్యస్థంగా ఉండడంతో, ఒకచోటకు చేర్చి తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ క్లాస్ టీచర్ ను ఆదేశించారు. అదే విధంగా భోజనాలకు సంబంధించిన మెనూ ను తరగతి గదుల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. తరగతి గదుల్లో వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని, ఫ్యాన్ లను మరమ్మతులు వెంటనే చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలించారు.. మెనూ ప్రకారమే ఆహార పదార్థాలను చేస్తున్నారా? గ్యాస్ పొయ్యి ఉపయోగిస్తున్నారా ? నెలకి ఎన్ని సిలిండర్లు ఉపయోగిస్తున్నారు అని కలెక్టర్ వంట చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ సూచించారు. అయోడిన్ సాల్ట్ ఉపయోగించకుండా రాక్ సాల్ట్ ను ఉపయోగిస్తూ ఉండడాన్ని గమనించి ఎందుకు రాక్ సాల్ట్ ఉపయోగిస్తున్నారని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆరా తీశారు.. ఉపాధ్యాయులు స్పందిస్తూ కాంట్రాక్టర్ లు ఇదే ఇస్తున్నారని కలెక్టర్ కి వివరించగా, అయోడిన్ సాల్ట్ ను మాత్రమే ఇవ్వాలని, ప్రస్తుతం ఇస్తున్న సాల్ట్ ను టెస్ట్ చేయించాలని కలెక్టర్ కర్నూల్ ఆర్డీఓ ను ఆదేశించారు. విద్యాలయానికి ఎంట్రీ అయ్యే వద్ద మెట్లు పగిలిపోయి ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేయించకుండా అలాగే ఉంటే పిల్లలు కింద పడే అవకాశం ఉందని, వెంటనే ఎంట్రీ వద్ద మెట్లను మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. అదే విధంగా పాఠశాల ఆవరణంలో ఉన్న బోర్ ఉన్న ప్రదేశంలో పరిశుభ్రత లేదని, పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా స్కూల్ కు వెళ్ళే రోడ్ మట్టి రోడ్డు కావడంతో, రోడ్డు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి. బెలగల్ ఎంపిడిఓ రాణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కుంకుదురు నూతన వంతెన నిర్మాణం

**బిక్కవోలు ఏప్రిల్ 10సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో ఉన్న కెనాల్ పై వంతెనను అధికారులతో



కలిసి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాలువలు, వంతనాలు, రోడ్లు గాలికి వదిలేసారని అయితే కుంకుదురు వంతెన శిథిలావస్థకు రావడంతో 2014 నుంచి 2019 తెలుగుదేశం పాలనలో కొంకుదురు కెనాల్ పై వంతెన నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అయితే తర్వాత ప్రభుత్వం మారడం ఆ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం అభివృద్ధిని గాలికి వదిలేయడం జరిగిందని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ వంతెన పరిస్థితిని గతంలో రెండు కోట్ల రూపాయలు శాంక్షన్ అయిన విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన వెంటనే స్పందించి కావలసిన చర్యలు తీసుకోవడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు అధికారులతో ఈ వంతెన పరిశీలన చేయడం జరిగిందని త్వరలోనే కొత్త వంతెన కు శ్రీకారం చుడతామని ఆయన అన్నారు ఆయన వెంట ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామంలోని ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**హొళగుంద ఏప్రిల్ 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ని సాయిబన్న తాత దర్గా ఉరుసు ను పురస్కరించుకొని గ్రామంలో పారిశుద్ధపనులు చేపడుతున్నట్లు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ , సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబన్న తాత దర్గా ఆవరణంలో జెసిబి ద్వారా జంగల్ క్లీనింగ్ పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు వారన్నారు. గ్రామంలోని వీధిలైట్లు పైప్ లీకేజీ డ్రైనేజీ సమస్య తదితర సమస్యలకు పరిష్కారం చేపడుతున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇంటి పన్ను కొళాయి పన్ను అంగళ్ళ పన్ను కట్టి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. గ్రామములోని అక్రమ కొళాయి వేసుకున్నవారు వచ్చి కొళాయి పన్ను చెల్లించి రసీదులు తీసుకోవాల్సిందిగా వారు కోరారు లేనియెడల అక్రమ కొళాయిలు తొలగిస్తున్నట్లు వారు తెలిపారు.

# క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 23 మంది అరెస్ట్

**ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా నిర్వహిస్తున్న బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు**

**కడప బ్యూరో ఏప్రిల్ 10సూర్య న్యూస్** ప్రొద్దుటూరు పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ ద్వారా వ్యవస్థీకృత ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ముఠా గుట్టును రట్టు చేసినట్లు ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావన




తెలిపారు. గురువారం ప్రొద్దుటూరు డిఎస్పి కార్యాలయంలో డిఎస్పీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అందరి పైనా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసామని,ఒక సారి వ్యవస్థీకృత నేరము నమోదైతే యువకుల బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందని తెలిపారు. యువత బెట్టింగ్ వంటి ఆర్థిక నేరాలకు దూరంగా ఉండాలని డిఎస్పీ సూచించారు. ఈ కేసు ఛేదనలో సి.ఐ లు ల,సదాశివయ్య , రామకృష్ణారెడ్డి,బాల మద్దిలేటి , గోవిందరెడ్డి,ఎస్సైలు సంజీవరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

### గ్రామంలో త్రాగునీటి ఎద్దడి
# తలెత్తకుండా చూస్తాం

**- నెరణికి సర్పంచ్ వన్నమ్మ**

**హొళగుంద ఏప్రిల్ 10 సూర్య న్యూస్:-** నెరణికి గ్రామంలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూస్తారని సర్పంచ్ వన్నమ్మ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామలీల, సోమప్ప లు




అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ గ్రామంలోని నూతనంగా విరుపాపురం గ్రామం నుండి నూతనంగా పైపు లైన్ లో ద్వారా 5 హెచ్పి మోటార్ల ద్వారా గ్రామానికి నీరు అందిస్తున్నట్లు వారు తెలిపారు .గ్రామంలోని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు గ్రామంలోని పైప్ లైన్ లీకేజీ వీధిలైట్లు పారిశుద్ధ్య పనులు డ్రైనేజీ క్లీనింగ్ తదితర ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోరావాలని వారు తెలిపారు.

### సామాజిక బాధ్యతతో
# విధులు నిర్వర్తించండి

**ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వ విప్ కాలవ సూచన**

**రాయదుర్గం ఏప్రిల్ 10 సూర్య న్యూస్** సమాజసేవ కంటే మించింది మరొకటి లేదని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గంలోని ఎంపిడీవో కార్యాలయంలో గురువారం పాఠశాల విద్యా వ్యవస్థ పునర్నిర్మాణంపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులపై సామాజిక బాధ్యత ఎంతో ఉందన్నారు.



అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొంటూనే విద్య వ్యవస్థను మెరుగుపర్చుకోవాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులపై తమ ప్రభుత్వనికి అపారమైన గౌరవం ఉందని గుర్తుచేశారు. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా ఓ కుటుంబ వాతావరణంలో నడవాల్సి ఉందన్నారు. అప్పుడే ఉన్నత ప్రమాణాల సాధన దిశగా పయనించే అవకాశం ఉందని వివరించారు. ఎంతో క్లిష్టతరమైన పోటీ పరీక్షల్లో ప్రభుత్వ ఉద్యోగం సాదించారంటేనే మీలో ఎంతో ప్రతిభ దాగుందని ఋజువైందన్నారు. అంతటి ప్రతిభాపాటవాలు కలిగిన ఉపాధ్యాయుల చేతుల్లోనే రేపటి పౌరుల బంగారు భవిషత్ ఆధారపడిందన్నారు. సమజాభివృద్ధికి ఉపయోగపడే అత్యత్తమ వ్యక్తులుగా వారిని తీర్చి దిద్దాలని సూచించారు. వెనుకపడ్డ ప్రాంతంలో అభివృద్ధి చేయాల్సి ఉన్నది ఎంతో ఉందన్నారు. మానవ సేవనే పరమవదిగా భావించి ఆర్డీటీ ఫాథర్ ఫెర్రర్ ఈ ప్రాంతాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఎంతో దృఢ సంకల్పం, పట్టుదలతో వేలమందికి ఉపయోగపడేలా సేవలందించి స్ఫూర్తిదాతగా నిలిచారన్నారు. ప్రతి రోజు ఎంతమేర పనిచేశామో, ఎక్కడ ఇంకా వెనుకపడ్డమో తప్పక సమీక్షించుకోవాలన్నారు. తాను మాత్రం రాత్రి పడుకోబోయే ముందు ఆరోజు ఏమిచేశామో, ఇంకా మరుసటి రోజు ప్రాధ్యానత క్రమంలో ఏమి చేయాలో పునరాలోచించుకుంటానని తెలియచేశారు. ఎంతో మంది వారి ఆరోగ్యన్ని సహితం లెక్కచేయక నిరంతరం సమజాభివృద్ధికె జీవితాన్ని దారపోశారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శగా తీసుకుని సమజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

# జాతీయ సేవారత్న పురస్కారాలు 2025

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డుకి ఆహ్వానం**

**అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎస్ సరోజినమ్మ ..రాజమండ్రి లో జరుగు అవార్డు మహోత్సవమునకు అన్ని ఏర్పాట్లు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 10సూర్య న్యూస్:** అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎస్ సరోజినమ్మ రాజమండ్రి నందు జరుగు అవార్డు గ్రహీతలు 2025 మహోత్సవమునకు అన్ని ఏర్పాటుకు సిద్ధం చేశామని డాక్టర్ ఎస్ సరోజినమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ,ఎమ్మెల్యే రూరల్ గోరింట్ల బుచ్చయ్య చౌదరి , మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ , ఎక్స్ గూడ చైర్మన్ మేడపాటి షర్మిల , పట్టపగలు వెంకట్ రావు, రూరల్ విద్యాశాఖ అధికారి తులసి దాస్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 27 ఏప్రిల్ 2025.లో జరిగే కార్యక్రమాలకు విచ్చేస్తున్న ముఖ్య ప్రముఖులు అతిథులకు మరియు అవార్డు గ్రహీతలకు కలిసి ఆహ్వానం పలికినారు. షేక్ సమీరా ట్రాన్స్ జెండర్ ఆళ్లగడ్డ వారిని మొదటి వార్షికోత్సవం ను సంస్థ ముఖ్య అతిరథ వారి మధ్యలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1)మహాత్మ శ్రీ జ్యోతిబాపూలే స్మారక పురస్కారం 2) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్







ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు 3) డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డ్ 4) డాక్టర్స్ సమీరా స్మారక పురస్కారందేశ సేవ కోసం నిరంతరం శ్రమిస్తూ తమ మాన, ప్రాణాలను ఫణంగా పెట్టిన నేతలను స్ఫూర్తిగా తీసుకుంటూ వారి అడుగుజాడల్లో నడవడానికి ఎవరైతే కృషి చేస్తున్నారో వారిని గుర్తించి అవార్డును ఏర్పాటు చేస్తున్నామని అదేవిధంగా సమాజంలో అణిచివేతకు మానసిక క్షోభకు గురి అవుతున్న థర్డ్ జెండర్ వ్యక్తుల భావితరాల బాగు కోసం శ్రమించిన గొప్ప సామాజిక సేవకురాలు కీర్తిశేషులు సమీరా స్మృత్యార్థం ట్రాన్స్ జెండర్ వ్యక్తుల గుర్తిస్తూ వారికి కూడా అవార్డును అందజేయాలని సంకల్పించాము 64 కలల ప్రతిభవంతులని ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. సంప్రదింపులకు ఇతర అన్ని కలలు నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరి జాతీయస్థాయి పురస్కారాల కోసం మా ఫోన్ నెంబర్..6302908528 సంబంధించి దరఖాస్తు చేసుకోగలరు.